


# నేటిధాత్రి®

తెలుగు వార్తా పత్రిక

21st ANNIVERSARY 2004-2025

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

మంగళవారం 24-03-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 304 రూ॥ 6.00





# గెలిస్తే రాజకీయ పార్టీ..

# ఓడితే ఉద్యమ పార్టీ!

## బీఆర్ఎస్ నాయకులకే అంతు చిక్కని గందరగోళం!

నేటిధాత్రి exclusive




- ఎన్నికలకు ఇంకా రెండున్నరేళ్ళే వుంది!
- గత ఎన్నికలలో ఓడిన వారిని నెత్తిన పెట్టుకుంటే అంతే సంగతి.
- గత ఎన్నికలలో జనంలో వున్న నాయకులే గెలిచారు.
- జనానికి దూరంగా ఉన్నవాళ్లు ఓడిపోయారు.
- గెలుపు గుర్రాల పేరుతో నిజమైన సేవకులను దూరం పెట్టారు.
- గతంలో పదవులు అనుభవించిన వారికి పార్టీ పని అప్పగించండి.
- కేసులంటే భయపడే నాయకులను పక్కన పెట్టండి.
- జైల్ అంటే జంకే నాయకులను దూరం పెట్టండి.
- జేజేలు కొట్టే వాళ్ళ వైపే చూడకండి.




చీఫ్ ఎడిటర్

కట్టా రాఘవేందర్ రావ్

9063524136, 9908658888


- ఆరోపణలు వున్న నాయకులనే నెత్తిన పెట్టుకున్నారు.
- పార్టీ కోసం పోరాడిన వారిని పక్కన పెట్టారు.
- పది మంది వెళ్ళిపోయినా ఇంకా జ్ఞానోదయం కావడం లేదు.



పది మంది పోగానే పొంకణాలు కొట్టారు.

- కార్యకర్తలను తయారు చేసే కర్మాగారం అన్నారు.
- బీఆర్ఎస్ జనతా గ్యారేజ్ అని గొప్పలు చెప్పుకున్నారు.
- ఇప్పటికీ ప్రభుత్వ వ్యతిరేకత మీద ఆశలు పెట్టుకుంటున్నారు.
- బలమైన ఉద్యమ కారులకు అవకాశం కల్పించండి.
- అధికారం పోగానే పార్టీ మారిన వాళ్లను ఆదరించకండి.
- సెకండ్ క్యాడర్ కు అవకాశమిచ్చి చూడండి.

- రెండేళ్లలో ఉప్పెన లాంటి ఉద్యమాలు చేస్తారు.
- ఆరు గ్యారెటిల మీద నింగి నేల ఏకం చేస్తారు.
- అలాంటి ఉద్యమ కారులు అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు.
- తెగించి కొట్లాడే వాళ్ళు ఉద్యమ కారులే.
- అరాచకాలు చేసిన వారిని పక్కన పెట్టండి.
- పార్టీనే దూషించిన వారిని దూరం పెట్టండి.
- కొత్తనీరు, ఉద్యమ వీరులను ఆదరించండి.
- ఒకప్పుడు నియోజక వర్గాలలో భూకంపం లాంటి ఉద్యమాలు చేసేవారు.
- రెండేళ్లలో ప్రభుత్వానికి బయపడి నోరేత్తని వాళ్లే ఎక్కువయ్యారు.
- కొట్లాడినా ఆఖరుకు టిక్కెట్ వస్తుందో లేదో అని బీటీ నేతలు ఆలోచిస్తారు.
- పార్టీ మీద ఈగ వాళ్లకుండా ఇంకా ఉద్యమ కారులే చూసుకుంటున్నారు.
- అన్యాయం జరిగిన ఉద్యమ కారులను రంగంలోకి దింపండి.
- ఒక్కసారి వారికి ఫ్రీ హ్యాండ్ ఇచ్చి చూడండి.
- గ్రూపుల రాజకీయం పక్కన పెట్టండి.

- పార్టీని పట్టుకొని, కేసీఆర్ ను నమ్ముకొని వున్న వారికి గుర్తింపు ఇవ్వండి.
- కళాకారులను కూడా గుర్తించి అవకాశాలు కల్పించండి.
- క్యాడర్ సూచనలు, సలహాల మేరకే అభ్యర్థులను ఎంపిక చేయండి.

**హైదరాబాద్, నేటిధాత్రి:**

అధికారంలో వున్నంత కాలం అంతా మంచిగానే కనిపిస్తుంది. మత్తుగానే వుంటుంది. ఓడిపోతేనే కాళ్ల కింద భూమి కదిలిపోతుంది. అసలు నిజం తెలుస్తుంది. అదికారంలో వున్నంత కాలం జేజేలు మాత్రమే వినిపిస్తాయి. సూచనలు,సలహాలు కూడా కనిపించవు. వినిపించవు. విమర్శలు అసలు దగ్గరకే రావు. నాయకులు కూడా చెప్పడానికి ధైర్యం చేయరు. ఓడిపోయిన తర్వాతే రాళ్లు పడుతున్నప్పుడు అసలు విషయం బోధపడుతుంది. అయినా మార్పు కనిపించలేదంటే జనానికి చేరువయ్యే ఆలోచన లేనట్లు..అందుకే ప్రజలు కొన్ని సార్లు ఆశలు పెట్టుకున్న పార్టీని పాతాళంలోకి నెట్టేస్తారు. ఎలాంటి కలలు లేని పార్టీలను అందలమెక్కిస్తుంటారు. సహజంగా ఏ పార్టీని ప్రజలు ఎల్లకాలం అదికారంలో వుంచరని ఓడిపోయిన వాళ్లు మాత్రమే చెబుతారు. ప్రజలకు చేరువగా, ప్రజల మనసులో నిలిచే నాయకులను ప్రజలు ఎప్పుడూ దూరం చేసుకోరు. గుజరాత్‌లో బిజేపి ఇప్పటికి వరుసగా ఏడు సార్లు గెలుస్తూ వస్తోంది. ప్రధాన మంత్రి మోడీ వరసుగా 25 సంవత్సరాలుగా రాజ్యాంగపదవిలో కొనసాగుతున్నారు. 13సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, 12 సంవత్సరం ప్రధానిగా కొనసాగుతున్నారు. ఓటమి అంటే తన జీవితంలో లేకుండా సాగిపోతున్నారు. గుజరాత్ నుంచి దేశమంతా పార్టీని విస్తరింపజేశారు. ఎదురు లేని నాయకుడుగా తిరుగులేని రాజకీయ శక్తిగా దేశాన్ని పాలిస్తున్నారు. ప్రధాని మోడీ, బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్‌లాగా ఉద్యమాలు చేసిన నాయకుడు కాదు. పోరాటాలు చేసిన నాయకుడు కాదు. రాష్ట్ర సాదనకు కారకుడు కాదు. ప్రాణాలు ఫణంగా పెట్టి ఉద్యమం చేయలేదు. ఆమరణ నిరసనలు చేసింది లేదు. రాష్ట్రాన్ని సాదించింది లేదు. రాజకీయాలను అనుకూలంగా మలుకున్నాడు. రాజకీయం అంతా తన వైపు తిప్పుకున్నాడు. తనే ఏకచ్ఛత్రాధిపత్యం చేస్తున్నారు. ప్రధానిగా మోడీ ఎంపికకు ముందే ఎంతో మంది ఉద్దండులైన నాయకులు బిజేపిలో వున్నారు. కాని వాళ్లంతా మోడీనే కావాలని కోరుకునేలా చేశారు. ఇప్పుడు మోడీ తప్ప బిజేపికి మరో ప్రత్యామ్నాయం లేని నేతగా ఎదిగారు. ఇదీ రాజకీయం. కాని ఒక్కసారి 2014 ఎన్నికల్లో గెలవగానే ఇక టిఆర్ఎస్ అనేది ఉద్యమ పార్టీ కాదు. ఫక్తు రాజకీయ పార్టీ అని ప్రకటించినప్పుడే తన కాళ్ల కింద భూమిని కేసిఆరే స్వయంగా కదిలించుకున్నారు. రెండోసారి గెలిచిన తర్వాత ఇక తనకు ప్రత్యామ్నాయం రాష్ట్రంలో లేదనుకున్నారు. నేల విడిచి సాము చేశారు. ఇక తెలంగాణకు చేసిన సేవలు చాలు. ఇక దేశాన్ని పాలించే వైపు అడుగులు వేస్తామనుకున్నప్పుడే రాజకీయ ప్రయాణానికి కామా పెట్టుకున్నారు. కేసిఆర్‌ను తెలంగాణ ప్రజలు గొప్ప నాయకుడిగా తమ గుండెల్లో పెట్టుకున్నారు. తమ పాలిట దేవుడుగా చూసుకుంటున్నారు. నాయకులు చరిత్రలో నిలిచిపోవాలంటే దేశ నాయకులైతేనే సరిపోదు. దేశాన్ని పాలించే శక్తి వుంటేనే చరిత్ర గుర్తుంచుకోదు. మనదేశాన్ని 14 మంది ప్రధానులు పాలిస్తే ఓ నలుగురైదురి పేరు మాత్రమే వర్తమానం పదే పదే గుర్తు చేసుకుంటుంది. మిగతా వారెవరో చరిత్ర కూడా ఎప్పుడో మర్చిపోయింది. ఈ విషయం తెలిసిన కేసిఆర్ కూడా రాజకీయంగా తప్పటడుగు వేశారు. టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్ చేసినప్పుడే తెలంగాణ గుండె చప్పుడు అనే మాట జనం మర్చిపోయేలా తనే చేసుకున్నారు. ఇప్పటికీ తెలంగాణ ప్రజలకు కేసిఆర్ అంటే ఒక దైవంగా భావించే వారు కూడా వున్నారు. తెలంగాణ తెచ్చిన ధీరుడిగానే చూస్తున్నారు. తెలంగాణ చరిత్ర వున్నంత కాలం కేసిఆర్‌ను ప్రజలు మర్చిపోరు. కాని ఆ మరుపును కేసిఆర్ స్వయంగా కోరి తెచ్చుకునే రాజకీయం చేశారు. నిజం చెప్పాలంటే ప్రజల్లో వుండే నాయకుడికే పదువుల వెతుక్కుంటూ వస్తాయి. అంతే తప్ప ప్రజలకు దూరంగా రాజకీయాలు చేస్తాను... పదువులు పరుగెత్తుకుంటూ వస్తాయంటే ఓటములే ఎదురౌతాయి. అందుకే బిఆర్ఎస్ ఓటమి పాలైంది. ఇప్పుడు నిలబడేందుకు నానా తిప్పలు పడుతుంది. అయినా ప్రభుత్వ వ్యతిరేకత మీదనే ఇంకా బిఆర్ఎస్ ఆధారపడుతోంది. అంటే కళ్లు తెరిచినట్లు లేదు. ఒకసారి ఓడిన తర్వాత ఆశల పల్లకిలో ఊరేగింపు ఆగడం లేదు. వచ్చేది మనమే మనమే అని పదే పదే అనుకుంటే సరిపోదు. ప్రతిసారి మా ప్రభుత్వంలో అదిచ్చాం..ఇదిచ్చామని చెప్పుకోవాల్సిన అవసరం లేదు. ఎందుకంటే కేసిఆర్ ఏమిచ్చాడన్నది ప్రజలకు తెలుసు. ప్రజలకు తెలియని విషయాలు ఏమీ లేదు. ముందు పార్టీని గాడిన పెట్టుకోవాలి. ఎన్నికలకు ఇంకా కేవలం రెండున్న సంవత్సరాలు మాత్రమే వుంది. గత ఎన్నికల ముందు నేటిధాత్రి పదే పదే అనేక సూచనలు చేసింది. వాటిని పార్టీ పెడ చెవిన పెట్టింది. జేజేలు కొట్టే వారి మాటనే నమ్మింది. కాని పార్టీకి సూచనలిచ్చేవారిని పక్కన పెట్టింది. ఓటమి పాలైంది. అయినా ఏది నిజం..ఏది అబద్దం అనేది ఇప్పటికీ తెలుసుకోలేకపోతోందా? అన్నీ తెలిసినా అదే దారిలో వెళుతుందా? అనేది ఆత్మ పరిశీలన చేసుకోకపోతే మళ్లీ భంగాపాటు తప్పదు. ఓటమిని ఖాతాలో వేసుకోక తప్పదు. అసలు పార్టీ ఎవరిని నమ్ముతోంది? ఎవరిని నమ్మడం లేదన్నదానిపై కూడా ఇప్పటికీ క్లారిటీ లేదు. ఉద్యమ కాలంలో పార్టీని మోసింది విద్యార్థులు. కవులు, కళాకారులు, గాయకులు. యువకులు. బిఆర్ఎస్‌ను పెంచి పోషించింది కూడా ఆ వర్గాలే. ఆ వర్గాలు ఇప్పుడు కూడా పార్టీతోనే వున్నాయి. ఆ తరంలో కూడా పార్టీ సేవల్లో ముందున్న వాళ్లంతా ఉద్యమకారులే. అది పార్టీఎప్పుడూ మర్చిపోవద్దు. ఫక్తు రాజకీయ పార్టీ అనే పదమే బిఆర్ఎస్‌కు వర్తించదు. బిఆర్ఎస్ అంటేనే ఉద్యమ పార్టీ. ఇతర పార్టీలు ఎంత బిఆర్ఎస్ అన్నప్పుడే తెలంగాణను ఆత్మను కోల్పోయిందని చేసిన ప్రచారాన్ని ప్రజలు నమ్మారు. అందుకే బిఆర్ఎస్ ఓడించారు. ఎప్పటికైనా బిఆర్ఎస్ ఉద్యమ పార్టీ అనే ముద్ర పోనివ్వకూడదు. ఉద్యమ కారులు తెలంగాణ వస్తుందని, తమకు తర్వాత కాలంలో పదవులు వస్తాయని బిఆర్ఎస్‌తో సాగలేదు. తెలంగాణ కోసం మాత్రమే ముందుండి పోరాటం చేశారు. తర్వాత వారిని గౌరవించుకోవడం అనేది బిఆర్ఎస్ ప్రథమ కర్తవ్యం. ఆయా వర్గాలలో కొంత మందికి అవకాశాలు కల్పించామని చేతులు దులుపుకుంటే సరిపోదు. పైగా పార్టీ నాయకత్వాలు కూడా ఉద్యమ కారులకు ఇవ్వలేదు. అటు ప్రభుత్వ పదవులు దక్కక, ఇటు పార్టీ పదవుల్లో కీలకం కాలేక సతమతమైన ఉద్యమాకారులు ఉసురు పార్టీకి తగలొద్దు. అటు ఉద్యమ కారులుగా, ఇటు పార్టీ కార్యకర్తలుగా పనిచేసి పార్టీని నిలబెట్టిన వారిలో మెజార్టీ పాత్ర వారిదే..వారికి ఇప్పటికైనా పెద్ద పీట వేయండి. పార్టీని నమ్ముకొని కొనసాగుతున్న వారిని గుర్తించండి. వారికి పెద్ద పీట వేయండి. వచ్చే ఎన్నికల్లో వారికి అవకాశమివ్వండి. ప్రజల్లోకి వెళ్లమని చెప్పండి. అంతే కాని పదవుల కోసం పార్టీలో కొనసాగి, పార్టీఓడిపోగానే కండువాలు మార్చిన వారిని వదిలేయండి. బిఆర్ఎస్‌లో కొత్త నీరు కూడా కావాలి. ఆ సమయంలో అటు ఉద్యమ కారులకు, ఇప్పటికి దాకా పార్టీకి సేవలు చేస్తూ పదవులు రాని వారిని గుర్తించండి. ఉద్యమకాలం నుంచి ఇప్పటి దాకా పదవులు అందుకున్న వారిని పార్టీ సేవలకు వినియోగించండి. గత ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి గెలిచిన వారి నాయకత్వాలను బాగా గమనించండి. అటు పార్టీకి పనిచేసిన వాళ్లు, నిత్యం ప్రజల్లో వున్న వాళ్లు మాత్రమే గెలిచారు. ప్రభుత్వంలో వుండి కూడా ప్రజలకు దూరమైన బిఆర్ఎస్ నాయకులు ఓడిపోయారు. బిఆర్ఎస్ నుంచి గెలిచినా పార్టీకి ద్రోహం చేసేవారిని పార్టీ నెత్తిన పెట్టుకున్నది. అవకాశ వాదులకు అవకాశం కల్పించింది. ఇ ంకా పార్టీలో అవకాశ వాదులు కూడా వున్నారు. వారిని గుర్తించండి. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తే, బిఆర్ఎస్ ఇప్పటికే సగం ఖాళీ అయ్యేది. వెళ్లిన వాళ్లు కూడా కాంగ్రెస్‌లో అనుకున్న తీరుగా తమ పనులు చేయలేకపోతున్నామన్న భావనలో వున్నారు. అందుకే గోడ దూకాలనుకున్నవారు వెనుకంజ వేశారు. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌కు కొంత మంది వెళ్లినా వచ్చిన వారికి చుక్కలు చూస్తున్నారు. అలాంటి కరుడు గట్టిన కార్యకర్తల నిర్మాణం జరగాలి. అంతే గాని అదినేత, ఇతర పెద్ద నేతలు చెప్పినట్లు వినే గొర్రెలుగా కార్యకర్తలుంటే పార్టీకి ఇలాంటి పరిస్తితే వస్తుంది. కాంగ్రెస్‌లో వద్దనుకున్న నాయకులను చేర్చుకుంటే పార్టీకి బలం పెరుగుతుందనుకుంటే ఉత్త మాట. పార్టీని తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టి బైటకు వెళ్లి మళ్లీ వస్తామనేవారే దిక్కనుకుంటే మొదటికే మోసం వస్తుంది జాగ్రత్త. కేకే, డి. శ్రీనివాస్, పోచారం శ్రీనివాస్ రెడ్డి లాంటి వారిని తెచ్చిపెట్టుకుంటే ఏమైంది? ఆ అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకోకపోతే కష్టం..! పార్టీకోసం మంచి చెప్పేవారికంటే, పార్టీని నమ్మించే వారి వల్లనే నష్టమని తెలుసుకోవాలి. ప్రజలకు పార్టీ తరతరాలు సేవలందించాలంటే కరుడు గట్టిన ఉద్యమకారులు, కార్యకర్తలనే పార్టీ నమ్ముకోవాలి.



# నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక



మంగళవారం 24-03-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 304 రూ॥ 6.00


21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నేటిధాత్రి ® 21

# 21వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు " దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ **"21 వ వసంతం"** లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

## "నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

**మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....**



మీ

**కట్టా శివ సుబ్రహ్మణ్యం**

సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా

8520007444



వసంతాల అక్షరోద్యమం



మీ

**కట్టా రాఘవేందర్ రావ్**

సీఈఓ నేటిధాత్రి దినపత్రిక

9908658888, 8297779999

Corporate Office Address :

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03

Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034



# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



మంగళవారం 24-03-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 304 రూ॥ 6.00

# హైదరాబాద్ అభివృద్ధికి అందరూ సహకరించాలి



- మూసీ ప్రక్షాళనతోనే కాలుష్య నివారణ సాధ్యం
- నగరంలోని పరిశ్రమలు ఓఆర్ఆర్ అవతలకు తరలింపు
- రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రో విస్తరణ
- ఎలివేటెడ్ కారిడార్లతో అద్భుత నగరంగా హైదరాబాద్
- గుడ్ గవర్నెన్స్ కాదు... మాది స్మార్ట్ గవర్నెన్స్
- శానమండలిలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, నేటిధాత్రి:**
ఎలివేటెడ్ కారిడార్లతో హైదరాబాద్ అద్భుత నగరంగా మారుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి ట్రాఫిక్ రద్దీ తగ్గేలా చూస్తున్నామని చెప్పారు. శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ తీసుకొస్తున్నామని వ్యాఖ్యానించారు.

12లో

## ఆందోళనకరంగా పశ్చిమాసియా పరిస్థితి



- యుద్ధంతో భారత్‌కు ఎన్నో సవాళ్లు
- లోక్‌సభలో ప్రధాని మోడీ వెల్లడి

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
పశ్చిమాసియాలో పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. సోమవారం ఆయన లోక్‌సభలో

12లో

## విద్యుత్ ఉద్యోగులకు అండగా ప్రభుత్వం



- ఆరోగ్యశ్రీని రూ.5 నుంచి రూ.10 లక్షలకు పెంచాం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి

హైదరాబాద్, నేటిధాత్రి:
విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటామని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మృతిచెందిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను అభినందించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని పేర్కొన్నారు. సీపెక్ సర్వే ప్రకారం రూ. 5 లక్షల బీమా ఆయా కుటుంబాలకు వర్తిస్తుందని స్పష్టం చేశారు. కుటుంబ పెద్ద మరణించినప్పుడు

12లో

## కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

- డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా పార్టీలకు ప్రచారం
- దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియోలో ఉచిత ప్రచారం




న్యూఢిల్లీ, నేటిధాత్రి:
నాలుగు అసెంబ్లీ ఎన్నికల వేళ భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ, రాష్ట్ర స్థాయి రాజకీయ

12లో

# ఎన్నికల అజెండా విస్మరించిన కాంగ్రెస్

- రైతుబంధును 15 వేలు అని,12వేలకు కుదింపు
- బడ్జెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయరా?
- బడ్జెట్‌పై చర్చలె బీఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు


హైదరాబాద్, నేటిధాత్రి:
గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఎకరానికి రూ.15వేలు ఇస్తామని ఈ ప్రభుత్వం ఎన్నికల అజెండాలో, తొలి బడ్జెట్‌లో ప్రకటించి, తర్వాత దానిని రూ.12 వేలకు తగ్గించారని అన్నారు. మూడో పంటకు రైతుబంధు ఇవ్వాలని అడిగిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఒక సీజన్‌కే ఇస్తున్నారని అన్నారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా హరీశ్‌రావు శాసనసభలో మాట్లాడారు. ఒక సీజన్ రైతు భరోసా ఎగ్గొట్టి రుణామాఫీ చేశామని గొప్పలు చెప్పుకున్నారని ఎద్దేవా చేశారు. 'మొదటి బ్జడెట్‌లో పెట్టినట్లు ఎకరాకు రూ.15వేలు చొప్పున రైతు భరోసా ఇవ్వాలి. బ్జడెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా, పంటల బోనస్ ఇస్తున్నారు. రెండు బడ్జెట్లలో పెట్టిన పంటల బీమా ఈ బ్జడెట్‌లో మాయమైంది. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని, రెండు బ్జడెట్‌లలో పెట్టారు. ఒక్కసారి కూడా ఇవ్వలేదు. జాబ్ క్యాలెండర్ త్వరలోనే ప్రారంభిస్తామని గత బ్జడెట్‌లో చెప్పారు. ఈసారి ఆ ప్రస్తావనే లేదని హరీశ్‌రావు అన్నారు. ఈ మేరకు అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ సర్కారుపై నిప్పులు చెరిగారు. బ్జడెట్‌పై చర్చలో భాగంగా అసెంబ్లీలో మాట్లాడిన ఆయన.. ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో లోపాలను ఆయన ఎండగొట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క సీజన్ కూడా
ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చామని మాజీ మంత్రి హరీశ్‌రావు చెప్పారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే మూడు సీజన్‌లలో రైతు భరోసాను ఎగ్గొంటిందని



అన్నారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికల ప్రచారం సందర్భంగా తాము అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.15 వేలు రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చారని, ఈ మేరకు ఎన్నికల అజెండాలో కూడా పెట్టారని హరీష్‌రావు గుర్తుచేశారు. తొలి బ్జడెట్‌లో ప్రకటించి, ఆ తర్వాత దాన్ని రూ.12 వేలకు తగ్గించారని మండిపడ్డారు. మా ప్రభుత్వాన్ని మూడో పంటకు కూడా రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేసిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు ఒక ఒక పంటకే ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. ఏటా ఒక సీజన్‌కే రైతు భరోసా ఇస్తూ.. రుణామాఫీ చేశామని గొప్పలు చెప్పుకున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.'మొదటి బడ్జెట్‌లో పెట్టినట్లుగా ఎకరాకు రూ.15 వేల చొప్పున రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బ్జడెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా, పంటల బోనస్ ఇస్తున్నారని విమర్శించారు. రెండు బ్జడెట్లలో పెట్టిన పంటల బీమా ఈ బ్జడెట్‌లో మాయమైందని అన్నారు. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని కూడా రెండు బడ్జెట్‌లలో పెట్టారని, కానీ ఒక్కసారి కూడా ఇవ్వలేదని చెప్పారు.
జాబ్ క్యాలెండర్ త్వరలోనే ప్రారంభిస్తామని గత బ్జడెట్‌లో చెప్పారని, ఈసారి బ్జడెట్‌లో ఆ ప్రస్తావనే లేదని హరీశ్‌రావు దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వం ఎక్సైజ్ ఆదాయాన్ని వచ్చే ఏడాదికల్లా రూ.12 వేల కోట్లు పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రస్తుతం 34 వేల కోట్లుగా ఉన్న ఎక్సైజ్ ఆదాయాన్ని రూ.46 వేల కోట్లకు ఎట్లా పెంచుతారని, ఊరూరుకు బార్లు ఓపెన్ చేస్తారా..? అని నిలదీశారు. దాంతో ఎక్సైజ్ మంత్రి జూపల్లి కలుగజేసుకుని కాంగ్రెస్ హయాంలో రూ.12 వేల కోట్లుగా ఎక్సైజ్ ఆదాయాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.36 వేల కోట్లు పెంచిందని అన్నారు. జూపల్లి కలుగజేసుకోవడంపై హరీష్‌రావు అసహనం వ్యక్తంచేశారు. తన ప్రశ్నకు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కగారు సమాధానం చెప్పాలని అన్నారు. తాను బ్జడెట్‌పై ప్రశ్నలు అడుగుతున్నానని, ఎక్సైజ్ శాఖకు సంబంధించిన స్జబెక్టుపై కాదని చెప్పారు. ఈ సందర్భంగా తలసాని జోక్యం చేసుకుని ప్రభుత్వ తీరును విమర్శించారు.

## ఆరు గ్యారెటీలకు చట్టబద్ధత

### అసెంబ్లీలో ప్రైవేట్ బిల్లుకు బీఆర్ఎస్ నోటీసు



హైదరాబాద్, నేటిధాత్రి:
ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించేందుకు బీఆర్ఎస్ ప్రైవేటు బిల్లు ప్రతిపాదించింది. ఈ మేరకు ఆ పార్టీ ఎమ్మెల్యేలు శాసనసభ కార్యదర్శికి నోటీసులు ఇచ్చారు. అంతేకాకుండా బిల్లు ప్రతిని సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌కు అందజేశారు. బిల్లును ఈ సమావేశాల్లోనే అనుమతించాలని కోరారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే ప్రైవేట్ మెంబర్ బిల్లుకు సంబంధించిన నోటీసును స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ ఎమ్మెల్యేలు అందజేశారు. ఈ ప్రైవేట్ మెంబర్ బిల్లుతో ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే అవకాశం ఉంటుందని కేటీఆర్ వెల్లడించారు. అత్యంత కీలకమైన ఈ బిల్లును ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రవేశపెట్టడానికి అనుమతించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. స్పీకర్‌తో పాటు అసెంబ్లీ సెక్రటరీకి కూడా బిల్లుకు సంబంధించిన నోటీసులు అందజేశారు. కేటీఆర్ వెంట ఎమ్మెల్యేలు జగదీష్‌రెడ్డి, మల్లారెడ్డి, కేపీ వివేకానందా, సుధీర్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, చింతా ప్రభాకర్, అనిల్ జాదవ్, మానిక్‌రావు, దాసోజ్ శ్రవణ్‌కుమార్ , శంభీపూర్ రాజు, మాదవరం కృష్ణారావు, కల్వకుంట్ల సంజయ్, కౌశిక్ రెడ్డి తదితరులున్నారు.

# స్టీల్ సిటీకి పునాది... ఉత్తరాంధ్రకు నూతన దిశ



- ఇది స్టీల్‌ప్లాంట్‌కు శంకుస్థాపన కాదు.. స్టీల్ సిటీకి ఫౌండేషన్.
- ఈజ్ ఆఫ్ డూయింగ్ కాదు..స్పీడ్ ఆఫ్ డూయింగ్
- ఆర్సెలార్ స్టీల్‌ప్లాంట్ పెట్టుబడి ఓ గొప్ప మలుపు
- ఉత్తరాంధ్ర సరికొత్త చరిత్రరాయబోతోంది
- స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనలో సీఎం చంద్రబాబు

అనకాపల్లి, నేటిధాత్రి:
ఉత్తరాంధ్రలోని నక్కపల్లి మండలం రాజయ్యపేటలో ఏర్పాటు కానున్న ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా ప్లాంట్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "ఇది కేవలం స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన కాదు... స్టీల్ సిటీకి ఫౌండేషన్" అని పేర్కొన్నారు.
ప్రపంచానికి ఏపీ సత్తా చాటిచెప్పే ప్రాజెక్ట్‌గా ఈ స్టీల్ ప్లాంట్ నిలుస్తుందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారం, ప్రధాని నరేంద్ర మోదీ మద్దతుతో ఈ ప్రాజెక్ట్ సాధ్యమైందన్నారు. మంత్రి నారా లోకేశ్ కృషిని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారాన్ని అభినందించారు.
సుమారు 5,465 ఎకరాల్లో నిర్మాణం కానున్న ఈ ప్లాంట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి పైగా ఉపాధి అవకాశాలు కలుగనున్నాయి. 2028 డిసెంబర్ నుంచి ఉత్పత్తి ప్రారంభమవుతుందని సీఎం వెల్లడించారు.




"ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు ముందుకు సాగుతున్నాం" అని సీఎం అన్నారు. ఏపీ దేశంలో పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా మారుతోందని, ఇప్పటికే రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని తెలిపారు.
విశాఖను ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చేయాలని, అమరావతిని క్వాంటమ్ వ్యాలీగా తీర్చిదిద్దుతామని సీఎం పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.
డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు దార్శనికత వల్లే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని అన్నారు. ఈ ప్రాజెక్ట్ ఉత్తరాంధ్ర యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు.
మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, 2019 నుంచే ఈ ప్రాజెక్ట్ కోసం ప్రయత్నాలు చేశామని, ఇప్పుడు ఆ కల నిజమైందని చెప్పారు. అనకాపల్లి ప్రపంచ పటంలో నిలిచేలా ఈ ప్లాంట్ దోహదం చేస్తుందని తెలిపారు.

## పారిశ్రామికాభివృద్ధిలో మరో ముందడుగు

- మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు చంద్రబాబు శంకుస్థాపన
- హాజరైన కేంద్రమంత్రులు కుమారస్వామి
- ఏటా 17.8 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి లక్ష్యం



అనకాపల్లి, నేటిధాత్రి:
ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడింది. ప్రపంచ అగ్రగామి సంస్థలు ఆర్సెలార్ మిత్తల్, నిప్పాన్ స్టీల్ ఇండియా సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్న భారీ ఉక్కు కర్మాగారానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రులతో కలిసి శంకుస్థాపన చేశారు.
అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేటలో 5,465 ఎకరాల్లో ఈ ప్రాజెక్టును రెండు దశల్లో నిర్మించనున్నారు. ఈ ప్లాంట్ ద్వారా ఏటా 17.8 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నారు.
మొత్తం పెట్టుబడి రూ.1,35,964 కోట్లు కాగా, మొదటి దశలో రూ.80 వేల కోట్లతో 2,600 ఎకరాల్లో నిర్మాణం చేపట్టనున్నారు. 2029 నాటికి ఉత్పత్తి ప్రారంభించేలా ప్రణాళికలు రూపొందించారు.
ఈ ప్రాజెక్ట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి పైగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. అదనంగా రూ.11,198 కోట్లతో క్యాప్టివ్ పోర్ట్ నిర్మాణం చేపట్టనుండగా, దాని ద్వారా మరో 6 వేల ఉద్యోగాలు సృష్టించబడనున్నాయి.
ఈ స్టీల్ ప్లాంట్ రాకతో విశాఖ ప్రాంతం పరిశ్రమల కేంద్రంగా అభివృద్ధి



చెందుతుందని అధికారులు పేర్కొన్నారు. ప్లాంట్‌ను ఎన్‌హెచ్-16తో అనుసంధానించేలా నాలుగు లేన్ల రహదారి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్‌పై హైకోర్టు ఆగ్రహం

### ఆర్థిక కార్యదర్శికి తక్షణ హాజరు ఆదేశం

హైదరాబాద్, నేటిధాత్రి:
రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లించకపోవడంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆర్థిక కార్యదర్శి కోర్టుకు హాజరుకాకపోవడంపై అసహనం వ్యక్తం చేసిన న్యాయమూర్తి, ఈరోజే వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశించారు. కోర్టు ఆదేశాలను లెక్కచేయకపోవడంతో బాధితులు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు.

## పెన్షనర్లను వేధిస్తున్న ప్రభుత్వం

### అసెంబ్లీ నుంచి బీఆరెస్ సభ్యుల వాకౌట్



హైదరాబాద్, నేటిధాత్రి:
రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల చెల్లింపులో నిర్లక్ష్యం చూపుతున్నారని ఆరోపిస్తూ బీఆరెస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. ప్రభుత్వం నెలకు రూ.700 కోట్ల బకాయిలు చెల్లిస్తామని చెప్పి అమలు చేయలేదని విమర్శించారు. పీఆర్సీ, డీఏ అంశాల్లో కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని ఆరోపించారు.

## మిట్టల్ స్టీల్‌తో పారిశ్రామిక హబ్‌గా విశాఖ

అమరావతి, నేటిధాత్రి:
ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ రాకతో విశాఖ ప్రాంతం పరిశ్రమల హబ్‌గా మారుతుందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. సోమవారం అమరావతిలో మీడియాతో మాట్లాడిన ఆయన, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్, మంత్రి నారా లోకేశ్ కృషి ఫలితంగానే ఈ భారీ ప్రాజెక్ట్ సాధ్యమైందని చెప్పారు. రూ.1.36 లక్షల కోట్ల పెట్టుబడితో ఏర్పాటు కానున్న ఈ ప్లాంట్ రాష్ట్ర పారిశ్రామిక చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా లక్ష మందికిపైగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.
అదనంగా రూ.11,198 కోట్లతో క్యాప్టివ్ పోర్ట్ ఏర్పాటు చేయనుండగా, దీని ద్వారా మరిన్ని ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని మంత్రి వివరించారు.



# దేశంలో ఇంధన కొరత తీర్చేందుకు కేంద్రం ప్రభుత్వ వ్యూహాలు











## మధ్యప్రాచ్య యుద్ధం నేర్పుతున్న పాఠాలు



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

- వ్లాడివోస్టాక్ –చెన్నై కారిడార్ సిద్ధానికి ప్రయత్నాలు
- దేశాన్ని హైడ్రోజన్ ఇంధన హబ్‌గా మార్చేందుకు కృషి
- దేశంలో ముడి చమురు నిల్వ సామర్థ్యం పెంచేందుకు చర్యలు
- అమెరికా, కెనడా, ఆస్ట్రేలియాలతో గ్యాస్ సరఫరాపై ఒప్పందాలు
- గృహావసరాలకు మొదటి ప్రాధాన్యత
- ప్రాధాన్యతా క్రమంలో గ్యాస్ సరఫరా
- హోర్ముజ్ జలసంధిపై ఆధారపడటాన్ని తగ్గించే వ్యూహాలు
- మధ్యప్రాచ్యాన్ని నమ్ముకోలేమని మరోసారి వెల్లడైన సత్యం

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

హైదరాబాద్, నేటిధాత్రి:

ప్రస్తుతం ఇరాన్‌యుఎస్/ఇజ్రాయిల్ యుద్ధ పోకడను పరిశీలిస్తే ఇది ఇప్పట్లో ముగిసేలా లేదు. ఈ యుద్ధం కేవలం ఈ మూడు దేశాలకు మాత్రమే పరిమితం కావడంలేదు. ఎందుకంటే ప్ర పంచ ఆర్థిక వ్యవస్థలను శాసిస్తున్న ఇంధన వనరులు (ముడిచమురు) మధ్యప్రాచ్యంలో విస్తరించి వుండటవే ఇందుకు కారణం. ముఖ్యంగా అమెరికాపై ఆగ్రహంతో గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలతో పాటు పనిలో పనిగా వాటి ఆర్థిక వ్యవస్థలపై కూడా ఇరాన్ దాడులు చేస్తుం డటంతో అత్యాధునిక, ధనిక దేశాలుగా వున్న యుఏఈ, సౌదీ



అరేబియా, ఖతార్ వంటి దేశాలు తమకు సంబందంలేని యుద్ధ విధ్వంసంలో చిక్కుకొని విలవిలలాడుతున్నాయి. ప్రపంచ దేశాలకు అవసరమయ్యే చమురులో 20శాతం రవాణా జరిగే హార్మూజ్ జలసందిని ఇరాన్ మూసివేయడంతో చమురు సరఫరాలు నిలిచి ప్రపంచం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుండటం తాజా పరిణామం. మనదేశం విషయానికి వస్తే దేశీయ అవసరాల్లో 55% వరకు చమురు ఈ మార్గం గుండానే సరఫరా అవుతుంది. ఇరాన్ తీసుకున్న చర్య కారణంగా మొత్తం 150 నౌకలు ఈ జలసంధి వద్ద చిక్కుకుపోగా వీటిల్లో 38 మనదేశానికి చెందినవి. పరిస్థితి తీవ్రతను గుర్తించిన ప్రధాని నరేంద్రవెూదీ, విదేశాంగ మంత్రి జయశంకర్‌లు ఇరాన్ నాయకులతో మాట్లాడి అక్కడ చిక్కుకుపోయిన మన నౌకలను ఏదోవిధంగా భారత్‌కు వచ్చేలా చేయగలిగారు. ఇక రెండో వైపు 35% దేశీయ అవసరాలు రష్యా చమురుతో తీరుతున్నాయి. అమెరికా విధించిన ఆంక్షలను బేఖాతరు చేసన్తూ రష్యానుంచి, భారత్, చైనాలు చమురు కొనుగోలు చేస్తున్నాయి. మన దేశానికి చెందిన వివిధ కంపెనీలు, ఆర్థిక సంస్థలకు అమెరికాతో బలమైన ఆర్థిక సంబం ధాలున్న నేపథ్యంలో వాణిజ్య ప్రయోజనాలు దెబ్బతినకుండా రష్యానుంచి చమురు కొనుగోళ్లను ఇవి తగ్గించాయి. రెండు రోజుల్లో ముగుస్తుందనుకున్న యుద్ధం ఇరవై రోజులైనా ముగియకపో వడంతో, భారత్ సహా ఇతర దేశాలకు మార్చి 6 నుంచి నెలరోజుల పాటు రష్యానుంచి చమురు కొనుగోళ్లు జరపడానికి అమెరికా అనుమతించడంతో, కేవలం ఒక్క వారంలోనే 33మిలియన్ బ్యారళ్ల చమురుకు మనదేశ కంపెనీలు ఆర్డర్లు జారీచేయడం విశేషం. ఇంతవరకు బాగానే వుంది. అమెరికా విధించిన గడువు ఏప్రిల్ 6తో ముగుస్తుంది. అదేవిధంగా ఇరాన్ యుద్ధం ఒక కొలిక్కి వచ్చేట్టు లేదు. ఈ నేపథ్యంలో తాత్కాలికంగా సమస్య తీరినా తర్వాత పరిస్థితేంటనేది ప్రధానంగా చర్చించాల్సిన సమస్య. కేంద్ర ప్రభుత్వం తర్వాతి పరిస్థితిని దృష్టిలో వుంచుకొని గ్యాస్, చమురు సమస్యకు పరిష్కారంగాబహుళ–విధాన వ్యూహాన్ని అనుసరిస్తోంది. ముఖ్యంగా హర్మూజ్ జలసంధిపై ఎక్కువ ఆధారపడకుండా ప్రత్యామ్నాయ మార్గాలు లేదా విధానాల్లో చమురు, సహజవాయువు సరఫరాలను దేశంలోకి ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగించడమే ఈ వ్యూహం లక్ష్యం. ఇందులో తక్షణ చ ర్యగా, వ్లాడివోస్టాక్–చెన్నై సముద్రమార్గం గుండా రష్యా చమురు, బొగ్గు, రసాయన ఎరువులు సరఫరా అయ్యేందుకు "తూర్పు సముద్ర కారిడార్" (ఈఎంసీ)ని అందుబాటులోకి తీసుకువచ్చేం దుకు చర్యలను వేగవంతం చేసింది. ఇది ప్రారంభమైతే, మధ్యప్రాచ్యంలోని అస్థిర పరిస్థితుల ప్రభావం ఎంతమాత్రం లేకుండా నిరంతరాయంగా నౌకా రవాణాను జరుపవచ్చు. రెండవది యు.ఎస్. గల్ఫ్‌కోస్ట్ నుంచి ఏటా 2.2మిలియన్ టన్నుల అదనపు ఎల్పీజీని సేకరించడం. ఇక ఆస్ట్రేలియా 60 ఎంఎంఎస్‌సీఎండీ అదనంగా గ్యాస్‌ను మనకు అందించేందుకు హామీ ఇచ్చింది. ఇటీవల కెనడా ప్రధాని మనదేశానికి వచ్చినప్పుడు కుదిరిన ఒప్పందాల్లో, ఆ దేశంతో మనకు దీర్ఘకాల గ్యాస్ సరఫరా ఒప్పందం కూడా వుంది.

ఇక దేశీయంగా ప్రభుత్వం అత్యవసర వస్తువుల చట్టరా1956ను, మార్చి 10నుంచి అమల్లోకి తెచ్చింది. దీని ప్రకారం సహజవాయువు వినియోగానికి నాలుగు అంచెల ప్రాధాన్యతా క్రమాన్ని అమలు చేస్తున్నది. గృహావసరాలు, రవాణా, ఎల్పీజీ ఉత్పత్తికి మొదటి ప్రాధాన్యత (100%). ఫెర్టిలైజర్ ప్లాంట్లకు రెండో ప్రాధాన్యత (70% పరిమితి). తయారీ, పారిశ్రామిక వినియోగదార్లకు మూడో ప్రాధాన్యత (80% పరిమితి). ఇక దేశీయ రిఫైనరీలు, విదేశాలకు శుద్ధి చేసిన పె ట్రోల్, డీజిల్‌లను ఎగుమతులను నిలుపుచేసి, దేశీయ సరఫరాలకు ప్రాధాన్యత నివ్వడానికి నిర్ణ యించాయి.

ఇక మనదేశంలోని మూడు ప్రదేశాల్లో చమురు నిల్వలను కొనసాగిస్తున్నారు. అవి వరుసగా వి శాఖపట్టణం, మంగళూరు, పాడూరు. 5.33 మిలియన్ మెట్రిక్ టన్నులు చమురును వీటిల్లో ని ల్వ చేయవచ్చు. దీని బఫర్ సామర్థ్యం 18 రోజులు. వండుకోవడానికి ప్రత్యామ్నాయ వసతులున్న కుటుంబాలకు ఎల్పీజీ రేషనింగ్‌ను అమలు చేసే విధానంపై అధికార్లు దృష్టి పెట్టారు. ఇక పెట్రో రసాయనాలనుంచి ప్రొపేన్, బ్యూటేన్‌ల ఉత్పతిని గరిష్టస్థాయికి పెంచడం మరో వ్యూహం. ఈ నెలలో మనదేశ ఇంధన భద్రత గణాంకాలీవిధంగా వున్నాయి. దిగుమతులపై ఆధారం 88–90% వరకు వుంది. దీనికి సంబంధించిన బఫర్ స్టాక్ విషయానికి వస్తే ముడి చమురు 17–18 రోజులకు/ 20–21 రోజులకు వీటి ఉత్పత్తులు అందుబాటులో వున్నాయి. ఇక ఎల్పీజీ






60–65% దిగుమతులపై ఆధారపడగా, 30 రోజులకు సరిపడా నిల్వలున్నాయి. ఎల్ఎన్‌జీ 50–60శాతం వరకు దిగుమతులపై ఆధారపడుతుండగా 10–12 రోజుల వరకు నిల్వలున్నా యి.

దీర్ఘకాలంలో ఇంధన సమస్యను ఎదుర్కొనేందుకు భారత్ పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను చేపడుతోంది. ముఖ్యంగా శిలాజ ఇంధనాల నిల్వలను పెంచుకోవడం, క్లీన్ ఎనర్జీకి ప్రాధాన్యతనివ్వడం ఈ వ్యూహంలో భాగం. ఇండియన్ స్ట్రాటిజిక్ పెట్రోలియం రిజర్వ్ లిమిటెడ్ (ఐఎస్‌పీఆర్‌ఎల్) ప్రస్తుత అత్యవసర క్రూడాయిల్ నిల్వలను రెట్టింపు చేయడానికి ప్రణాలికలు రూపొంది స్తోంది. ఇందుకోసం అమలు చేస్తున్న రెండోదశ ప్రణాలికలో భాగంగా ప్రస్తుతం వున్న 5.33మిలియన్ మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యాన్ని మరో 6.5 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచేందుకు చర్యలు తీసుకుంటోంది. అంటే దేశీయంగా చమురు నిల్వ సామర్థ్యం 11.83మిలి యన్ మెట్రిక్ టన్నులకు చేరుతుంది. ఇందుకోసం ఒడిషాలోని చండీకోల్ భూగర్భ నిల్వ కేం ద్రం లో 4ఎంఎంటీల చమురు నిల్వచేస్తారు. అదేవిధంగా కర్ణాటకలోని పాడూరు నిల్వ సామ ర్థ్యాన్ని మరో 2.5ఎం ఎంటీకి పెంచనున్నారు.

చమురు నిల్వ విషయంలో మొదటి దశలో అనుసరించిన విధానాన్ని మారు స్తూ రెండో దశను అమలు చేస్తోంది. తొలిదశలో పూర్తిగా ప్రభుత్వమే ఈ నిల్వ కార్యక్రమాన్ని చేపట్టగా, రెండో దశలో ప్రైవేటు రంగానికి కూడా అవకాశం కల్పిస్తోంది. అంటే ఈ దశ పీపీపీ విధానంలో అమల వుతుంది. అంటే డిజైన్, బిల్డ్, ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ (డీబీఎఫ్ఓటీ) నమూనాను రూపొందిం చి విదేశీ పెట్టుబడు లను ఈ రంగంలోకి ఆహ్వానించే వ్యూహాన్ని అనుసరి స్తోంది. ఫేజ్–2 పూర్త యితే మరో 12రోజులకు అవసరమయ్యే క్రూడాయి ల్‌ను నిల్వ చేసే సామర్థ్యం పెరుగుతుంది. దీంతో పాటు నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ (ఎన్‌జీహె చ్ఎం) అమలును ప్రభుత్వం ప్రారంభిం చింది. క్లీన్ ఎనర్జీలో దేశాన్ని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దడమే ఈ మిషన్ ప్రధాన లక్ష్యం. స్ట్రాటిజి క్ ఇంటర్వె న్షన్స్ ఫర్ గ్రీన్ హైడ్రోజన్ ట్రాన్సిషన్ (ఎస్ఐజీహెచ్‌టీ) కింద, రిలయన్స్, ఆదానీ, ఎల్& టీ వంటి 15 కంపెనీలకు ఏటా 3వేల మెగావాట్ల తయారీకి కాంట్రాక్టులు అప్పగిం చింది. ఏటా 862,000 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి కోసం 18 కంపెనీలకు ప్రభుత్వం కాంట్రాక్టు లు అప్పగించింది. ఇందులో భాగం గా 2025లో కేంద్ర ప్రభుత్వం దేశంలోని మూడు పోర్టులను హైడ్రోజన్ ఉత్పత్తి, వినియో గం, ఎగుమతులకు హబ్‌లుగా గుర్తించింది. అవి వరుసగా దీన్‌దయాల్ పోర్టు (గుజరాత్), వి.ఒ. చిదంబరనార్ పోర్టు (తమిళనాడు), పారాదీప్ పోర్ట్ (ఒడిశా). 2026లో దీనికి సంబం ధించిన బిడ్డింగ్ కె.జి. హైడ్రోజన్‌కు 3–4 డాలర్లకు తగ్గగా, 2030 నాటికి ఇది 1.50–2 డాలర్లకు తగ్గించాలన్నది లక్ష్యం. 2030 డిసెంబర్ 31లోగా ప్రారంభించే ఈ ప్రాజెక్టులు, పునరుత్పాదక ఇంధన వనరులను ఉపయోగించినట్లయితే అంతర్ రాష్ట్ర పంపిణీలో 25 సంవత్సరాల వరకు ఎటువంటి చార్జ్‌లను ప్రభుత్వం విధించబోదు. ఈవిధంగా కేంద్ర ప్రభుత్వం స్వల్పకాల, దీర్ఘకాల ప్రణాళికలతో దేశీయ ఇంధన సమస్యలను, పర్యావరణ హితంగా పరిష్కరిం చేదిశగా వ్యూహాలను అమలు చేస్తున్నది.



# ఝురాసంగంలో 3రోజు ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు..




**జహీరాబాద్, నేటిధాత్రి:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పకడ్బంధంగా బృందాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసామని ఎంఈఓ శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం రోజు పదవ తరగతి మూడవ ఇంగ్లీష్ పరీక్ష పరీక్షలు ప్రారంభం ఝురాసంగం మండలంలో 418 మంది విద్యార్థులకు గాను రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పదవ తరగతి పరీక్ష కేంద్రానికి ....418 మంది రావాల్సి ఉండగా 418 మంది పరీక్ష రాయడానికి హాజరయ్యారని



ఎంఈఓ , శ్రీనివాస్ తెలిపారు. పరీక్ష హాలో విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారని నేటినుంచి మొదలైన పరీక్షలు ఏప్రిల్ 16 వ తేది వరకు జరగనున్నాయి.ప్రతీ రోజు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం. 12:30 వరకు పరీక్షల సమయం వుంటుంది. విద్యార్థులు ఉదయం 8:30 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలనె నిబంధనలు ఉండగా 5 నిమిషాలు గ్రేస్ సమయాన్ని ఇచ్చారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి మాస్ కాఫియింగ్ అవకాశం లేకుండా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుతో పాటు సిట్టింగ్ స్కాడ్ తో పాటు ఫ్లైయింగ్ స్కాడ్ బృందాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసామని ఎవశీ సూచించారు.పరీక్ష కేంద్రాల్లో సెల్ఫోన్లు, స్మార్ట్ వాచీల అనుమతి లేదు. పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల లోపు ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని అధికారులు ఆదేశించారు. ఎస్సై క్రాంతి కుమార్ పటేల్ ఆధ్వరంలో పరీక్ష కేంద్రాలలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# జహీరాబాద్ మున్సిపాలిటీ ఏరియాలో మిస్సయిన ఏడు బార్లు



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ మున్సిపాలిటీ ఏరియాలో 10 నంబర్ వార్డ్ లో బందెల్లి కాలనీ ఏడు బర్లు తప్పిపోయినయ్ ఎవరికన్నా తెలిస్తే సమాచారం ఇవ్వాలని బర్ల యజమాని కోరుతున్నారు యజమాని పేరు మొహమ్మద్ రఫీ ఫోన్ నెంబర్ 8897927073 ఇచ్చిన నంబర్ కు కాల్ చేసి సమాచారం ఇవ్వాల్సిందిగా రఫీ యజమాని కోరడం జరిగింది పోలీస్ స్టేషన్లో బర్ల మిస్సింగ్ కేసు నమోదు చేశారు బర్లు మిస్సై నాలుగు రోజులు అయింది ఎవరికైనా కనిపిస్తే వెంటనే పైన ఇచ్చిన నంబర్ కు సమాచారం ఇవ్వాలని కోరారు,

# రోడ్డు నడవడానికి వీలులేని స్థితిలో ఉంది..

## 15 సంవత్సరాల క్రితం రోడ్డు నిర్మాణం జరిగింది ఇప్పటి వరకు నిర్లక్ష్యం చేయబడింది




**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝురసంగం మండలంలో వేదపల్లి నుంచి ఏడులపల్లికి వెళ్లే ప్రధాన రహదారులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. రహదారి గులకరాళ్లతో నిండి, నడవడానికి వీలులేకుండా ఉండటంతో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని మేదపల్లి, ఎడులపల్లి, వనంపల్లి, సిద్దాపూర్, చిలేపల్లి, ఎల్గోయి, కృష్ణాపూర్ వంటి గ్రామాలకు వెళ్లే రహదారులను 15 సంవత్సరాల క్రితం వేశారు. అయితే, ఇప్పుడు అవి ధ్వంసమయ్యాయి... కంకర బయటపడటంతో, వాహనదారులు మరియు ప్రజలు ప్రయాణించలేని పరిస్థితి ఏర్పడింది. కంకర రోడ్డుపై ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇదిలా ఉండగా, కొన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం సరిగా లేదనే సాకుతో ఆర్టీసీ అధికారులు బస్సులను రద్దు చేశారు. దీని కారణంగా, విద్యార్థులు మండల కేంద్రమైన ఝురసంగంలోని వివిధ పాఠశాలలకు రావడానికి ప్రైవేట్ ఆటోలపై ఆధారపడుతున్నారు. ప్రయాణికులు, వాహనదారులు మరియు ప్రజలు సంబంధిత అధికారులు కనీసం ఇప్పుడైనా స్పందించి, గుంతలు పడి కంకర బయటపడిన రోడ్లను మరమ్మతులు చేయాలని అభ్యర్థిస్తున్నారు.

# నియోజకవర్గం లో అపరిశుభ్రంగా మారిన చాలా గ్రామాలు..

## పర్యవేక్షణ లేని డి ఎల్ పీ ఓ




**జహీరాబాద్, నేటిధాత్రి:** పల్లెలే పట్టుకొమ్మలన్నారు ఆనాడు మహాత్ముడు.కానీ నేటి కాలంలో కూడా ఈ గ్రామాలు శుభ్రతకు నిలయాలుగా మారుతున్నాయి.జహీరాబాద్ ప్రాంతానికి కూతవట్టు దూరంలో ఉన్న ఈ గ్రామాలల్లో ఎక్కడ చూసినా చెత్త చెదారంతో నిండిపోయి దుర్వసన వెదజల్లుతు ఉన్నాయి. నియోజకవర్గం



స్థాయి అధికారి డి ఎల్ పీ ఓ పర్యవేక్షణ లోపం వలన జహీరాబాద్ నియోజకవర్గం లో ఉ గ్గెల్లి,దిగ్వాల్,గోడిగార్ పల్లి, గంగ్వర్, చిక్కుర్తి, రాజోల, న్యాల్కల్, రత్నాపూర్ తదితర గ్రామాలలో పారిశుద్ధ్యం కుంటుపడుతున్నా ఎవరు పట్టించుకోకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురావుతున్నాయి. డంపింగ్ యార్డ్ లకు చెత్తను తరలించకపోవడం వలన ఎక్కడి చెత్త అక్కడేనా ఉండి పోవడంతో ఇండ్ల మధ్యలో దుర్వాస వేదజల్లుతుంది అని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. దోమల మందు కొట్టకపోవడం వలన దోమలు కుట్టడం వలన జబ్బుల బారిన పడి జబ్బులు ఎక్కువైనా ఎవ్వరు పట్టించుకోవడం లేదని, దోమల మందు కొట్టడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. గ్రామాలకు బడ్జెట్ ఎప్పటికప్పుడు వస్తున్నప్పటికీ సంబంధిత డి ఎల్ పి ఓ అధికారి పర్యవేక్షణ లేకపోవడం, కొత్త సర్పంచులకు అందుబాటులో లేకపోవడం వలన వారికీ సలహాలు సూచనలు ఇవ్వకపోవడం వలన డబ్బులను ఏ విధంగా ఖర్చు పెట్టాలో తెలు వక అయోమయంలో ఉన్నామని ఆవేదన చెందుతున్నారు. గత రెండు సంవత్సరాల నుండి ప్రత్యేక అధికారుల పాలన పేరు చెప్పి డబ్బులను కాజేయాలనీ కొంతమంది కాంట్రాక్టర్లు చూస్తున్నారని సర్పంచులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.నియోజకవర్గంలో డివిజనల్ స్థాయి కార్యాలయం లేదంటే ఆ అధికారి పనితీరు ఎలా ఉందో జిల్లా స్థాయి అధికారులు అర్థం చేసుకోవాలని ప్రజలు మండీ పడుతున్నారు. ఈప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు దృష్టి పెట్టి డి ఎల్ పీ ఓ పైన చర్యలు తీసుకోని,గ్రామాలలో తిరిగేటట్లు చూడాలని,గ్రామాలలో పేరుకుపోయిన చెత్త చెదారం తొలగించ్చేటట్లు చేసి డంపింగ్ యార్డ్ లను వినియోగంలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

# అండర్ 19 క్రికెట్ టౌర్నమెంట్ లో విఐపి,బాయ్స్ జట్టు విజయం



**జహీరాబాద్, నేటిధాత్రి:** అల్గోల్ గ్రామంలో గత మూడు రోజులుగా జరిగిన అండర్ – 19 క్రికెట్ టౌర్నమెంట్ లో నాలుగు జట్లు పాల్గొనగ, ఈ రోజు ఫైనల్ లో విఐపి బాయ్స్ జం వీర హనుమాన్ జట్లు తలపడగా ఫైనల్ లో విఐపి,బాయ్స్ జట్టు విజయం సాధించింది,అందులో భాగంగా ముఖ్య అతిధులుగా గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,5000 విన్నర్ నగదు, రన్నర్ 3000 నగదు వార్డు మెంబర్ వీరన్న అందజేశారు, ఇందులో భాగంగా సీనియర్ క్రికెటర్ అనిల్ కుమార్, శ్రీకాంత్,వార్డు మెంబర్లు సయ్యద్ ముబీన్, తలారి నర్సింహా, జి.బాల్ రాజ్, డి.నరేష్, ఏ. శ్యామ్,పాల్గొని బహుమతులు అందజేయడం జరిగింది,

# నూతన సి సి రోడ్డు పనులను ప్రారంభించిన్న సర్పంచ్



**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝురాసంగం మండలం మేదపల్లి గ్రామ అభివృద్ధిలో భాగంగా ఉపాధి హామీ పథకం నిధులతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రమంలో బి సి కాలని లో సర్పంచ్ కొల్లూరు అరుణ నరేందర్ రెడ్డి శాస్త్రోక్తంగా పూజలు చేసి, ముహూర్తం నిశ్చయించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ యువ నాయకులు అశ్విన్ పాటిల్, అభిలాష్ రెడ్డి గ్రామ ఉపసర్పంచ్ మజర్ అహ్మద్, మాజీ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి, యకూబ్ షరీఫ్ వార్డు సభ్యులు మరియు గ్రామ



యువ నాయకులు శేఖర్,దిలీప్, లక్ష్మణ్, భాగప్ప, అజార్ అహ్మద్, ఖైరు పాటిల్ ,శ్రీనివాస్, పరమేష్ సిద్దు తులసి తో పాటు గ్రామ పెద్దలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామస్తుల సౌకర్యార్థం నాణ్యతతో కూడిన రోడ్ల నిర్మాణమే తమ ధ్యేయమని ఈ సందర్భంగా సర్పంచ్ పేర్కొన్నారు.

# ముస్లింల వద్ద కొనొద్దన్న వారు.. చమురు ఎందుకు కొంటున్నారు



**జహీరాబాద్, నేటిధాత్రి:** మహారాష్ట్రలో ముస్లింలు తయారు చేసే ఏ వస్తువునూ కొనుగోలు చేయవద్దని తీర్మానం చేసిన వారు అరబ్ దేశాల నుంచి క్రూడ్ అయిల్, డీజిల్, పెట్రోల్ ఎందుకు కొనుగోలు చేస్తున్నారని ప్రశ్నించారు.జహీరాబాద్ నియోజకవర్గ ఝురాసంగం ఎంఐఎం పార్టీ అధ్యక్షులు షేక్ రబ్బాని ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఉత్తరప్రదేశ్లోని గంగానదిలో ముస్లిం యువకులు పడవలో ఇఫ్తార్ విందు చేస్తే గంగానదిని అపవిత్రం చేశారంటూ వారిపై కేసులు నమోదు చేశారని, ఢిల్లీలోని ఉత్తమ్నగర్లో రంజాన్ పండుగ జరుపుకోకుండా అడ్డుకుంటే స్థానికులు ఢిల్లీ హైకోర్టు నుంచి అనుమతి తెచ్చుకున్నారని తెలిపారు. గుజరాత్లో ముస్లింలు ఇతర మతస్తుల నుంచి ఆస్తులు కొనుగోలు చేయకుండా చట్టం చేశారన్నారు. ప్రధాని విదేశాలకు వెళ్లి భారత్లో అన్ని వర్గాల ప్రజల కోసం పని చేస్తున్నామని ప్రకటిస్తూ ముస్లింలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని విమర్శించారు.ఇరాన్ ఇజ్రాయెల్, అమెరికా చేస్తున్న దాడులను కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఖండించలేదన్నారు. 1948 నుంచి పాలస్తీనాకు భారత్ మద్దతు ఇస్తోందని.. ప్రధాని మోదీ అవన్నీ పక్కన పెట్టి ఇజ్రాయెల్కు మద్దతు తెలుపుతున్నారని విమర్శించారు. దేశంలో గ్యాస్, పెట్రోలియం ఉత్పతుల కొరత ఉన్నా ఎటువంటి కొరత లేదని చెబుతూ ప్రజలను మోసం చేస్తోందన్నారు.

# సిపిఎం పార్టీ నుంచి10 కుటుంబాలు బరేషన్ పార్టీ లో చేరిక

## పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా



**భూపాలపల్లి, నేటిధాత్రి:** సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ ను బలోపేతం చేయాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఎం నుంచి సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ లో 10 కుటుంబాలు శ్రీకాంత్, బంధు క్రాంతి, బుర్ర స్వాతి, బంధు సుజాత, కిష్టయ్య, వెంకటేష్, కుమార్ తదితరులు చేరారు. వారికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రమేష్ రాజా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. చారిత్రక నేపథ్యం ఉన్న భూపాలపల్లి గడ్డపై సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ విస్తరింపజేయాలని, విప్లవోద్యమ వారసత్వాన్ని నిలబెట్టాలని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా లిబరేషన్ విస్తరిస్తుందని పార్లమెంట్ లోను ప్రజాక్షేత్రంలోనూ ప్రజా సమస్యలపై అనేక పోరాటాలను నిర్వహిస్తుందని అన్నారు. దేశంలో ఫాసిస్టు శక్తుల ప్రమాదం పెరిగిపోయిందని, ఫాసిజానికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుందని, రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. ఎస్ ఐ ఆర్ పేరుతో ప్రజల ఓటు హక్కును హరిస్తుందని, ప్రజలపై తీవ్రమైన దాడిని కొనసాగిస్తుందని తెలిపారు. ప్రస్తుతం జరగనున్న కేరళ, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అస్సాం రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పోటీ చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేక బడ్జెట్ గా ఉందని రేవంత్ రెడ్డి సర్కార్ అంకెల గారడీ చేసిందని విమర్శించారు.

# విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలి



## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, నేటిధాత్రి:** 10వ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్షా కేంద్రాలలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని,ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్ష తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి వార్షిక పరీక్షల నిమిత్తం జిల్లాలో 48 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థుల సౌకర్యార్థం త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, వెలుతురు,ఫ్యాన్లు,మూత్రశాలలు, అత్యవసర నిమిత్తం అవసరమైన మందులు,వైద్య సిబ్బంది నియమించడం జరిగిందని,పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు.విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్‌లో ప్రతాపరుద్ర మహారాజు విగ్రహం ప్రతిపాదన



**వరంగల్, నేటిధాత్రి:** కాకతీయుల చివరి మహారాజు ప్రతాపరుద్రుడి స్మారకార్థం వరంగల్ ఖిలా ప్రాంతంలో 20 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదన సమర్పించారు. ఈ మేరకు వరంగల్‌కు చెందిన స్థానికులు అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ ప్రతిపాదనలో భాగంగా ఖిలా వరంగల్ (వరంగల్ కోట పరిసర ప్రాంతం)లోని ప్రధాన నాలుగు రహదారుల కూడలిలో అనుకూల స్థలాన్ని కేటాయించాలని కోరారు. అలాగే విగ్రహ స్థాపనకు అవసరమైన అనుమతులు, మౌలిక వసతుల ఏర్పాటుకు సహకారం అందించాలని అభ్యర్థించారు.కాకతీయ వంశానికి చెందిన ప్రతాపరుద్రుడు పరిపాలనా నైపుణ్యం, యుద్ధ వీరత్వం, సాగునీటి అభివృద్ధి, కళలు–సాహిత్యానికి చేసిన ప్రోత్సాహం వల్ల చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాడని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆయన పాలన తెలంగాణ గౌరవాన్ని ప్రతిబింబించేదిగా నిలిచిందని తెలిపారు.ఈ విగ్రహం ఏర్పాటు ద్వారా కాకతీయ వారసత్వాన్ని సంరక్షించడం, పర్యాటక అభివృద్ధి పెంపొందించడం, వరంగల్ నగర అందాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు.ప్రతిపాదన ప్రకారం 20 అడుగుల ఎత్తుతో సిమెంట్ పదార్థంతో విగ్రహాన్ని, 6 నుండి 8 అడుగుల ఎత్తు ఉన్న పీఠంపై ఏర్పాటు చేయనున్నారు. అలాగే పరిసర ప్రాంతంలో ల్యాండ్‌స్కేపింగ్, ఎల్ఈడీ లైటింగ్, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా డిజైన్ చేయనున్నట్లు తెలిపారు.ఈ ప్రాజెక్టు అమలు కాలం సుమారు రెండు నెలలుగా నిర్ణయించగా, జిల్లా పరిపాలన, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, ట్రాఫిక్ పోలీసుల అనుమతులు అవసరమని పేర్కొన్నారు.ప్రతిపాదనపై అధికారులు సానుకూలంగా స్పందించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**ఖిలా వరంగల్ వారసుల కోరిక....** కాకతీయ రాజులు పాలించిన చారిత్రక భూమి అయిన వరంగల్‌లో ఇప్పటికీ ప్రతాపరుద్ర మహారాజు విగ్రహం లేకపోవడం స్థానికుల్లో ఆవేదన కలిగిస్తోంది. తమ గౌరవానికి ప్రతీకగా ఖిలా వరంగల్‌లో మహారాజు విగ్రహం ఏర్పాటు చేయాలని వరంగల్ వారసులు బలంగా కోరుతున్నారు.

# వైకుంఠధామాలు అభివృద్ధి జరిగేనా!



## ఆఖరి మజిలీకీ ప్రభుత్వం చిన్నచూపు

**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండలంలో వైకుంఠధామాల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుంది. పలు గ్రామాల్లో దహన సం స్కారాలకు ప్రజలు ఇబ్బందు లను తొలగించేందుకు గత ప్రభుత్వం ప్రతి గ్రామపంచా యతీకి వైకుంఠధామాలను నిర్మించింది. వాటిని వినియో గానికి తీసుకురావడంలోనే జాప్యం జరిగింది . కనీస వస తులు లేక దహనసంస్కారా ల్లో ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. అరకొర వసతులతో వైకుంఠధామాలు ఉన్నాయి పలు గ్రామాల్లో వైకుంఠ ధామానికి రోడ్డులేక, నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం కనీస వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది పంచాయతీ రాజ్ విద్యుత్ శాఖ సమన్వయం లోపం కారణంగా విద్యుత్తు కనెక్షన్ ఇవ్వడంలో జాప్యం జరుగుతుంది దీంతో అంత్యక్రి యల నిర్వహణకు చీకటి పడితే అదేవిధంగా ఊరికి దూరంగా ఉండడంతో దారి వెంబడి విద్యుత్ లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు ఊరికి దూరం ఊరికి సమీపంలో ఖాళీ స్థలంలో చెరువులు కుంటలు ఉ న్న సమీపంలో అంత్యక్రియలకు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది ఇప్పటికైనా అధికారులు స్పందించి సౌకర్యాలు మెరుగుపరిచి వైకుంఠధామాలకు అందు బాటులోకి తీసుకురా వాలని ప్రజలు కోరుతున్నారు

**వైకుంఠధామల్లో అన్ని సమస్యలే....** పలు గ్రామాల్లో స్మశాన వాటికల్లో కనీస వసతులు లేక దహన సంస్కారాలకు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతు న్నారు మండలంలో నిర్మించిన స్మశాన వాటికలు విద్యుత్ నీటి మౌలిక వసతులు లేని కారణంగా ప్రజలకు తీవ ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి వైకుంఠధామాలకు అన్ని వసతులు ఏర్పాటు చేయా లని ప్రజలు కోరుతున్నారు

# ఘనంగా టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జన్మదిన వేడుకలు నిర్వహించిన సర్పంచ్



**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంగం మండల కేంద్రంలోని సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఠాకూర్ సంజీవ్ జన్మదిన వేడుకను నూతన సర్పంచ్ వినోదా బాలరాజ్ బిఆర్ఎస్ శ్రేణులు ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఠాకూర్ సంజీవ్ ను శాలువా పూలమాలలతో సన్మానించి బాణా సంచలు కాల్చి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించిన శుభాకాంక్షలు చెప్పుకున్నారు శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆశీస్సులతో ఆయన ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈసందర్భంగా ఉపసర్పంచ్ గడ్డం మమత అనిల్ పాటిల్ హరి మహారాజ్ రమేష్ ఠాకూర్ శీను పటేల్ రుద్రప్ప సజ్జన్ శెట్టి కిషన్ సింగ్ రవీందర్ మహారాజ్ ఆర్ విలాస్ ఉమేష్ శివన్న యశ్వంత్ సింగ్ రాజారాం మిట్టు సింగ్ రాజారాం తదితరులు పాల్గొన్నారు,

# లోక్ అదాలత్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి ఎస్ఐ, క్రాంతికుమార్ పటేల్



**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంగం ఎస్ఐ, క్రాంతికుమార్ పటేల్ ప్రజలకు లోక్ అదాలత్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ నెల 28న జహీరాబాద్ కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని, సిద్దాపూర్, వనం పల్లి తండా, కుడు సంఘం, తుమ్మనపల్లి, ఇదులపల్లి, చిలేపల్లి, కృష్ణాపూర్, గ్రామ ప్రజలు తమ కేసులను సులభంగా పరిష్కరించుకోవాలని కోరారు. లోక్ అదాలత్ ద్వారా యాక్సిడెంట్ కేసులు, గొడవలు, చీటింగ్, చిన్నపాటి దొంగతనాలు వంటి పలు రకాల కేసుల్లో రాజీ కుదుర్చుకునే అవకాశం ఉంటుందని, కోర్టు ప్రక్రియలతో పోలిస్తే వేగంగా, తక్కువ ఖర్చుతో పరిష్కారం లభిస్తుందని వివరించారు. ఈ నెల 28 వరకు పోలీస్ స్టేషన్లు లేదా కోర్టుకు హాజరై రాజీకి రావచ్చుని, దీని ద్వారా సమయం, డబ్బు ఆదా అవుతుందని పేర్కొన్నారు.

# రుక్మాపూర్ నుండి ఝరాసంగం వరకు పూర్తిగి పాడైన రోడ్డు

**జహీరాబాద్, నేటిధాత్రి:**



తెలంగాణలోని దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. న్యాల్కల్ మండలం రుక్మాపూర్ నుంచి సిద్ధాపూర్ గ్రామం మీదుగా సాగే ఈ రహదారి కంకర తేలి గుంతలు పడటంతో నిత్యం వేల సంఖ్యలో మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. ఆర్ అండ్ బి శాఖ అధికారుల అశ్రద్ధ కారణంగా రోడ్డు పరిస్థితి దారుణంగా తయారైంది. రోజు ప్రమాదాలు జరుగుతున్నా మరమ్మత్తు పనులు చేపట్టడం లేదని, ఈరోజు ఆలయ దర్శనానికి వచ్చిన భక్తుల కారు గుంతలో పడి ప్రమాదానికి గురైందని సమాచారం.

# బీజేపీ నాయకులను అదుపులోకి తీసుకున్నపోలీసులు



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ నియోజకవర్గంలో బీజేపీ నాయకులను పోలీసులు చిరగ్పల్లి వద్ద సోమవారం అదుపులోకి తీసుకున్నారు. ముందస్తు జాగ్రత్త చర్యగా ఈ అరెస్టులు చేసినట్లు ఎస్సై నరేష్ తెలిపారు. ఈ చర్యలను ఖండించిన జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగన్నాథ్, ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును అణచివేస్తున్నారని, అక్రమ అరెస్టుల ద్వారా ప్రభుత్వంపై ప్రశ్నలు లేవనెత్తకుండా అడ్డుకునే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు నౌబాద్ జగన్నాథ్ హిందూస్, జగన్, వడిగార్పల్లి డిప్యూటీ సర్పంచ్ పాండు, యువ మోర్చా జి.ఎస్ మడివాలయ స్వామి తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్ట్ చెయ్యడంను ఖండిస్తున్నాం

**డా జాడి రామరాజు నేత**

**ఏటూరునాగారం, నేటిధాత్రి:**



సోమవారం రోజున బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో బీజేపీ ముఖ్య నాయకులు సమావేశం జరిగింది ఈ సమావేశం కు బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల కు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక బీజేపీ నాయకులను అక్రమ అరెస్ట్ చెయ్యడాన్ని ఖండిస్తున్నామని అన్నారు అదేవిదంగా ఈ రోజు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు అసెంబ్లీ ముట్టడిని విజయవంతం కాకుండా అడ్డుకోవడం చేస్తుంటే దేశం లో92క్రిమినల్ కేసులున్నా తొలి ముద్దాయి కి దడ పుట్టి అక్రమ అరెస్టు చేపిస్తున్నారని అన్నారు ఇప్పటికైనా జైలు లో జీవితం గడప వలసిన నాయకుడు అసెంబ్లీ ఎన్నికల్లో 6 గ్యారంటీ లు 420 హామీలు ఇచ్చిన నాయకుడు హామీలు నెరవేర్చలేదు కాబట్టే రాష్ట్ర అధ్యక్షులు అసెంబ్లీ ముట్టడికి పిలుపు నివ్వడం జరిగింది అన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని వెడల ధర్నాలు రాస్తారోకోలు బీజేపీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన చేస్తామని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత అన్నారు ఈ సమావేశం లో జిల్లా కౌన్సల్ నెంబర్ గద్దల హరిబాబు మాజీ ఎంపీటీసీ యర్రల ఎల్లయ్య మండల ఉపాధ్యక్షులు దుర్గం దుర్గారావు మండల నాయకులు వినుకొల్లా చక్రవర్తి జనగాం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

# పరకాలలో బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు



**పరకాల, నేటిధాత్రి:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు పిలుపునిచ్చిన నేపథ్యంలో పరకాలలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో సోమవారం ఉదయం పరకాల పట్టణంలో పోలీసులు ముందస్తు చర్యగా బీజేపీ నాయకులను అరెస్టు చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాచం గురుప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవునూరి మేఘనాథ్, 9వ వార్డ్ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి, పట్టణ ప్రధాన కార్యదర్శి పాలకుర్తి తిరుపతి, జిల్లా నాయకుడు బాసాని సోమరాజును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన కౌన్సిలర్ రమాదేవి సదానందం



**రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటుకై వినతి పత్రం**

**భూపాలపల్లి, నేటిధాత్రి:** మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు గణేష్ చౌక్ ప్రాంత పునర్వైభవం కోసం ప్రభుత్వ కార్యాలయాలు మౌలిక సదుపాయాల ఏర్పాటు చేయాలని. 22వ వార్డు కౌన్సిలర్ బుర్ర రమాదేవి సదానందం గౌడ్ అన్నారు జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 22వ వార్డులోని "గణేష్ చౌక్ ప్రాంతం" ఒకప్పుడు జిల్లాలోనే అత్యంత కీలకమైన అభివృద్ధి చెందిన. కేంద్రంగా ఉండేది. "గతంలో ఈ గణేష్ చౌక ప్రాంతంలో బస్టాండ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారసంత, పోలీస్ స్టేషన్ (ప్రాథమిక ఆరోగ్య కేంద్రం) వంటి ముఖ్యమైన సంస్థలు ఉండటం వల్ల నిత్యం ప్రజల రాకపోకలతో ఎంతో సందడిగా ఉండేది. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ఇవన్నీ ఇతర ప్రాంతాలకు తరలిపోవడంతో ఈ గణేష్ చౌక్ ఏరియా పూర్తిగా వెనుకబడిపోయింది. కావున, వ్యాపార వర్గాల ఉపాధి కోసం సామాన్య ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేయాలి. పాత గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కోసం ప్రత్యేక భవనాన్ని నిర్మించి, కార్యాలయాన్ని ఇక్కడే ఏర్పాటు చేయాలి. వారసంత చిన్న వ్యాపారుల జీవనోపాధి కోసం ప్రజల అవసరాల కోసం గతంలో ఉన్న వారసంతను" గణేష్ చౌక్ ప్రాంతంలోనే తక్షణమే పునరుద్ధరించాలి. బస్టాండ్ / బస్ స్టాప్ రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడానికి గణేష్ చౌక్ మెయిన్ రోడ్ ప్రాంతంలో బస్సులు ఆగేలా ఒక అధికారిక "బస్టాండ్" లేదా బస్ స్టాప్ను ఏర్పాటు చేయాలి. గణేష్ చౌక్ అభివృద్ధి కోసం ఆటోనగర్ ఏర్పాటు చేయాలి అని వారు అన్నారు

# ఎస్సీ కార్పొరేషన్ దరఖాస్తు గడువు పెంచాలి

- ప్రజావాణిలో తహసీల్దార్ కి వినతిపత్రం అందజేత
- ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ




**భూపాలపల్లి, నేటిధాత్రి:**

ఎస్సీ కార్పొరేషన్ దరఖాస్తు గడువు పెంచాలని ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ ఆధ్వర్యంలో ప్రజావాణిలో తహసీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, త్రిచక్ర వాహనాలు, సోలార్ పంపు సెట్లు కోసం దరఖాస్తులు ఆహ్వానించిన ప్రభుత్వం అనేక కొర్రిలు పెడుతుందని, కుల ధ్రువీకరణ పత్రాలు సకాలంలో అందక కొంతమంది దరఖాస్తు చేయలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ మరియు బ్యాంకు కాన్సంట్ లేకుండా రుణాలు ఇవ్వాలని, దరఖాస్తుదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని గడువు పెంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జీడీ సదానందం మాదిగ, బోయిని మధుకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు..

# ఈద్ పండుగ సందర్భంగా జహీరాబాద్‌లో ఎంపీ సురేష్ షెట్కార్ గారి సందర్శనలు



**జహీరాబాద్, నేటిధాత్రి:** ఈద్ పర్వదినాన్ని పురస్కరించుకొని జహీరాబాద్ నియోజకవర్గంలో వివిధ ప్రాంతాలను సందర్శించిన సభ్యుల పార్లమెంట్ సురేష్ షెట్కార్ ముస్లిం సోదరులకు ఈద్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి ఆనందంలో భాగస్వామ్యమయ్యారు. ప్రజలతో కలిసి పండుగ సంబరాల్లో పాల్గొని, సౌహార్దం మరియు సోదరభావానికి ప్రతీకగా నిలిచారు.

# చింతల్ ఘాట్ వద్ద ఉచిత మట్టి నీటి కుండల సేవా కార్యక్రమం ప్రారంభం



- ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న టిపు సుల్తాన్ సోషల్ సర్వీస్ టీమ్...
- మాజీ టిజిఐడిసి చైర్మన్ మహమ్మద్ తన్వీర్ చేతుల మీదుగా ప్రారంభం...

**జహీరాబాద్, నేటిధాత్రి:** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలం చింతల్ ఘాట్ వద్ద ఉచిత మట్టి మినరల్ వాటర్ కుండల సేవా కార్యక్రమాన్ని ఈ ఏడాది కూడా ఘనంగా ప్రారంభించారు. అనేక సంవత్సరాలుగా నిరంతరంగా కొనసాగుతున్న ఈ సేవా కార్యక్రమాన్ని టిపు సుల్తాన్ సోషల్ సర్వీస్ టీమ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని టిజిఐడిసి చైర్మన్ మహమ్మద్ తన్వీర్ తన్వీర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి అవసరం ఎక్కువగా ఉంటుందని, ముఖ్యంగా ప్రయాణికులు, కూలీలు, స్థానిక ప్రజలకు ఈ మట్టి నీటి కుండలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. సమాజ సేవలో టిపు సుల్తాన్ సోషల్ సర్వీస్ టీమ్ చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కోహిర్ మున్సిపల్ వైస్ చైర్మన్ హన్నాన్ జావేద్, హఫీజ్, ముజ్జఫర్ హుస్సేన్, హమీద్, సంపత్, సర్ఫరాజ్ ఫిర్దౌ (యూత్ ఐకాన్ కోహిర్), యూసుఫ్ పటేల్, జలీల్ తదితరులు పాల్గొన్నారు. టిపు సుల్తాన్ సోషల్ సర్వీస్ టీమ్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చింతల్ ఘాట్ వద్ద ప్రతి సంవత్సరం ఈ ఉచిత మట్టి నీటి కుండల కార్యక్రమం నిర్వహించడం స్థానిక ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. వేసవి కాలంలో ప్రయాణికులు మరియు గ్రామస్తులకు తాగునీటి సమస్య లేకుండా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

# మైపతి అరుణ్ కుమార్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించిన



- తుడుం దెబ్బ రాష్ట్ర కోశాధికారి కల్తి రాంప్రసాద్
- ఖమ్మం జిల్లా తుడుందెబ్బ అధ్యక్షులు బచ్చలి వెంకటేశ్వర్లు.

**కారేపల్లి, నేటిధాత్రి:** 22-03-2026 ఈరోజు తుడుం దెబ్బ రాష్ట్ర- జిల్లా కమిటీ నిర్మాణాల లో భాగంగా మహబూబాబాద్ జిల్లా కమిటీ ఎన్నిక కోసం బయలుదేరిన తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్ కుమార్ ను అక్రమంగా అరెస్ట్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న నాయకులు వెంటనే అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ మైపతిఅరుణ్ కుమార్ ను వెంటనే విడుదల చేయాలని ఖమ్మం జిల్లా తుడుం దెబ్బ నాయకులు డిమాండ్ చేశారు. విడుదల చేయకుంటే ఏజెన్సీ అగ్నిగుండంగా మారుతుందని హెచ్చరించారు. ఏజెన్సీలో ఆదివాసులు స్వేచ్ఛగా సమావేశాలు పెట్టుకునే హక్కు కూడా లేదా అని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. అధికారాన్ని అడ్డం పెట్టుకొని కొంతమంది ఆదివాసీలపై చేస్తున్న దౌర్జన్యాన్ని తుడుం దెబ్బ చూస్తూ ఊరుకోదని త్వరలోనే దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిస్తున్నాం.

# 10వ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- జిల్లాలో ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు..
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి, నేటిధాత్రి:**



జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సింగరేణి గిరిజన ఆశ్రమ పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు కల్పించిన మౌలిక సదుపాయాలు, పర్యవేక్షణ ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా పారదర్శకంగా, క్రమశిక్షణతో నిర్వహించేందుకు సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని ఆయన ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని సూచించారు. పరీక్షా కేంద్రాలలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు అమలు చేయాలని, సెల్‌ఫోన్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను కేంద్రాల్లోకి అనుమతించకూడదని స్పష్టం చేశారు. అలాగే విద్యార్థులను పరీక్ష హాలులోకి అనుమతించే ముందు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీలలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, తహసీల్దార్ శ్రీనివాసులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహాలకు పూలమాలలు వేసి, జరుపుకున్న చెన్నప్ప పటేల్ వర్ధంతి

**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరసంగంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, ప్రజా ప్రతినిధులు అభిమానులు చెన్నప్ప పటేల్ 28వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంతోష్ పటేల్, చెన్నప్ప పటేల్ మనవలు మరియు కుటుంబ సభ్యులతో కలిసి ఝరసంగంలోని చెన్నప్ప పటేల్ కాలనీలో ఉన్న విగ్రహాలకు పూలమాలలు వేసి, ఆయన సేవలను స్మరించుకున్నారు.



# అమరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తిని వెలుగెత్తి చాటుదాం



కాంపాటి పృధ్వీ,పిడిఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు, ఎన్ వి రాకేష్, పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు

**గుండాల, నేటిధాత్రి:** స్థానిక గుండాల మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్లో అమరుల యాదిలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యూ), ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీలు మూడు రోజులపాటు మార్చి 23, 24, 25 తేదీల్లో నిర్వహిస్తున్న స్ఫూర్తి యాత్ర ప్రారంభమైంది. ప్రారంభ సభలో పిడిఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృధ్వీ, పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్ మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో సామ్రాజ్యవాద అమెరికా యుద్ధోన్మాద చర్యలు నిరసిస్తూ, భారత్ అమెరికాతో చమురు వాణిజ్య ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ, ఇరాన్ పై అమెరికా ఇజ్రాయెల్ దాడులను ఆపాలని,ప్రపంచ శాంతిని వెలుగెత్తి చాటుతూ ఐక్యంగా పోరాడాలన్నారు. విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని అన్నారు. ప్రతీయేటా 20 లక్షల ఉద్యోగాలు ఇస్తానని, ఐదేళ్లలో రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తానని ప్రగల్భాలు పలికిన నరేంద్ర మోడీ ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా కమిషన్ సిఫారసులను పునః పరిశీలించాలని కోరారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రించాలని కోరారు. నేటికీ భగత్ సింగ్, రాజ్ గురు,సుఖదేవ్ లు అమరులై 95 ఏండ్లు కావొస్తుందనీ, నేటి వారి మార్గం అనుసరణీయమని అన్నారు. అమరుల స్ఫూర్తితో ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకై కొట్లాడాలన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల కార్యదర్శి శాంతారావు, పివైఎల్ జిల్లా అధ్యక్షులు పి మంగన్న,పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బి వీరభద్రం, జిల్లా కార్యదర్శి మునిగెల శివప్రశాంత్, పివైఎల్ మండల కార్యదర్శి శ్రావణ్, పిడిఎస్ యూ జిల్లా నాయకులు శ్రావణి, వాసు, అఖిల్, పివైఎల్ నాయకులు కుంజ ధర్మరాజు, వాగబోయిన మోహన్ రావు, పోతయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి బహుభాష కవి సమ్మేళనంలో డాక్టర్ దూడపాక రమేష్ సన్మానం

**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ మరియు వరల్డ్ ఫిస్ ఫెస్టివల్ సొసైటీ వరంగల్ ఖమ్మం వారు ప్రకటించిన ప్రపంచ కవిత దినోత్సవం 2026 వారి ఆధ్వర్యంలో జాతీయస్థాయి బహుభాషా కవి సమ్మేళన కార్యక్రమాల్ని హనుమకొండ ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దూడపాక రమేష్ పాల్గొని ప్రపంచ కవితా స్వరాలు ప్రజా ఐక్యత రాగాలు అనే అంశంపై తన కవిత గానాన్ని వినిపించినందుకు ప్రశంస పత్రం శాల్వతో గౌరవంగా సన్మానించారు. గత సంవత్సరం మార్చి 22 ప్రపంచ కవిత దినోత్సవం 2025 లో జరిగిన కార్యక్రమంలో జాతీయస్థాయి ప్రథమ బహుమతి పొందానని గుర్తు చేసుకున్నారు. మొదటి ప్రయత్నంలోనే మొదటి స్థాయి బహుమతి అందుకోవడం





జీవితంలో మరుపురాని అనుభూతిగా పేర్కొంటూ ఈ సంస్థ నన్ను కవిగా నా ప్రతిభను గుర్తించి పునర్జన్మ ఇచ్చిన తల్లి లాంటి సంస్థ అని పేర్కొన్నారు. వెనువెంటనే వివిధ రాష్ట్రస్థాయి వేదికలపై అవకాశాలు రావడం ఒక సంవత్సరం తిరిగే లోపు గౌరవ డాక్టరేట్ గోవా వారు ప్రధానం చేయడం గర్వంగా ఉందని ఇట్టి విషయాన్ని ఉద్దేశించి ఈ కార్యక్రమంలో మళ్లీ పాల్గొన్నానని పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమాలు వివిధ రాష్ట్రాల నుంచే వివిధ దేశాలల్లో ఉన్న కవులు వారి యొక్క ఆడియో వీడియో ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొనడం జరిగింది. వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ వ్యవస్థాపకులు గౌరవ శ్రీ సిరాజుద్దీన్ సంస్థ అధ్యక్షులు సురేష్ లాల్ ముఖ్య అతిథి ఏసిపి విజయ్ కుమార్, బీటావరం శ్రీమన్నారాయణ, నల్ల లక్ష్మీనారాయణ, ఆచార్య రవికుమార్, అడ్వకేట్ రవికుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రజల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తాం మొగుళ్లపల్లి మండల కేంద్రంలో బీజేపీ నేతలు హౌస్ అరెస్ట్

**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి వెళ్లకుండా అడ్డుకునేందుకు పోలీసులు మొగుళ్లపల్లి మండలానికి చెందిన బీజేపీ నాయకులను అర్ధరాత్రి సమయంలో హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ మోరె రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం అక్రమంగా నిర్బంధాలు చేస్తున్నప్పటికీ తాము భయపడబోమని స్పష్టం చేశారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా ప్రజల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని




తెలిపారు. రైతు భరోసా, మహిళలకు తులం బంగారం, యువతకు ఉపాధి అవకాశాలు వంటి హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మండల అధ్యక్షుడు మోరె వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ. ప్రజా సమస్యలను పట్టించుకోని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ ఉద్యమం కొనసాగుతుందని, ప్రతి కార్యకర్త బాధ్యతగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చెవ్వశేషగిరి కుమ్మరి సారయ్య బండారి రవీందర్ మండల ప్రధాన కార్యదర్శులు బండారి శ్రీనివాస్ అరికాంతపు కృష్ణారెడ్డి మండల ఉపాధ్యక్షులు రాస బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు




భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరణ.

**భూపాలపల్లి, నేటిధాత్రి:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ వర్ధంతి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేస్తూ నివాళులర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ బొడ్డు స్మరణ. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు హాజరై మాట్లాడుతూ. భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు జిల్లా కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా వారు తెలియజేసారు అనంతరం వారు మాట్లాడుతూ . ఈ దేశంలో ఉన్నటువంటి పౌరులు అందరు కూడా భగత్ సింగ్ పూర్తిగా తీసుకోవాలని ఈ సందర్భంగా వారు అన్నారు.. దేశం స్వాతంత్ర కోసం పోరాటం చేసినటువంటి. స్వాతంత్ర సమరయోధుడు అని కొనియాడారు.. కామ్రేడ్ భగత్ సింగ్ అతి చిన్న వయసు నుంచి దేశభక్తి కలిగిన వాడు అని సందర్భంగా అన్నారు.. స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులోనే 23 సంవత్సరాల వయసులోనే ఉరి కొయ్యలను సైతం ముద్దాడినటువంటి కామ్రేడ్ భగత్ సింగ్ ఈ దేశంలోని పౌరులందరూ స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ...

# భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించాలి




ఏఐఎఫ్టియు రాష్ట్ర నాయకుడు.... కామ్రేడ్ చంద్రగిరి శంకర్

**భూపాలపల్లి, నేటిధాత్రి:** భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించాలని ఎఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ చంద్రగిరి శంకర్ పిలుపునిచ్చారు మున్సిపాలిటీ పరిధిలోని డిగ్రీ కాలేజీ వద్ద భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది

# భగత్ సింగ్ ఆశయ సాధనకై పోరాడాలి



**నడికూడ, నేటిధాత్రి:** భగత్ సింగ్ ఆశయ సాధన కోసం పోరాడాలని సిఐటియు నడికూడ మండల కన్వీనర్ పల్లె రామన్న పిలుపునిచ్చారు. ఈరోజు 95వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వతంత్ర పోరాటంలో అతి చిన్న వయసులో బ్రిటిష్ వారి దాస్య శుంకాల నుండి విముక్తి కోసం భగత్ సింగ్, రాజ్ గురు,సుఖదేవులు నవ్వుతూ ఉరికంబాలు ఎక్కారని ఆయన గుర్తు చేశారు. ఒక దేశం మరొక దేశాన్ని ఒక మనిషి మరొక మనిషిని దోపిడీ చేయని సమాజం నిర్మాణం కావాలని ఆయన కాంక్షించాలని ఆశయ సాధనకు పోరాడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, యుగేంధర్,మారబోయిన సురేందర్,కుమ్మరి సాంబయ్య,కడివెండి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు




**గణపురం, నేటిధాత్రి:** గణపురం ఎస్సై బి అశోక్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి నా ధర్మారావుపేట సర్పంచ్ పూజారి రాజేందర్ గౌడ్ ఉప సర్పంచ్ గండు శ్రీనివాస్ వీరితో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ గణపురం మాజీ టౌన్ ప్రెసిడెంట్ దూడపాక దుర్గాయ్య వార్డు సభ్యులు బేతి సుజాత రవీందర్ రెడ్డి మాడ శంకరయ్య ములేందర్ గ్రామ కమిటీ అధ్యక్షులు జిలపరపు సాయిలు

# భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు చేపట్టాలి




పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్

**నర్సంపేట, నేటిధాత్రి:** కేంద్ర ప్రభుత్వ మతోన్మాద, ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల పోరాట స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమాలు చేపట్టాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్ పిలుపునిచ్చారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) డివిజన్ కార్యవర్గం ఆధ్వర్యంలో నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 95వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు నివాళులు అర్పించి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ సుభాష్ చంద్రబోస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గుర్రం అజయ్, పార్టీ జిల్లా నాయకులు గట్టి కృష్ణ మాట్లాడుతూ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లు బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు జెండా ఎత్తి ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సోషలిజం, సమసమాజ స్థాపన కోసం తమ ప్రాణాలను త్యాగం చేశారని తెలిపారు. 1919 ఏప్రిల్ 13న జలియన్‌వాలాబాగ్ ఘటన భగత్‌సింగ్‌పై తీవ్ర ప్రభావం చూపిందని, చిన్న వయసులోనే దేశ విముక్తి కోసం పోరాట మార్గాన్ని ఎంచుకున్నారని చెప్పారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాలలో పాల్గొని చివరకు 1931 మార్చి 23న భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లను బ్రిటిష్ ప్రభుత్వం ఉరి తీశిందని పేర్కొన్నారు. వీరంతా దోపిడీ, పీడన లేని సమసమాజ స్థాపన కోసం ప్రాణత్యాగం చేశారని, వారి ఆశయ సాధన కోసం నేటి విద్యార్థులు ప్రగతిశీల ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మరియు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు పోరాటాలు నిర్వహించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేసే వరకు ఉద్యమాలు కొనసాగించాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందని, ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఉద్యోగాల భర్తీని వాయిదా వేస్తూ నిరుద్యోగులను మోసం చేస్తోందని విమర్శించారు. అలాగే ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ చేస్తున్న దాడులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల ఉద్యమ స్ఫూర్తితో మార్చి 23 నుండి 30 వరకు సభలు, సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ డివిజన్ నాయకులు మహేష్, ప్రణయ్, చరణ్, శ్రీకాంత్, రవి తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఆశయాలను నెరవేర్చాలి-ఎస్ఎఫ్ఐ

**పరకాల, నేటిధాత్రి:** పట్టణంలోని గౌట్ బాయ్స్ హై స్కూల్లో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం తమ నవయవ్వన జీవితాన్ని సైతం త్యాగం చేసిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల స్ఫూర్తితో విద్యార్థులు చదువులో రాణించాలని సమాజ రుగ్మతలు సమస్యలపై




పోరాడాలని పేర్కొన్నారు. వారు తృణప్రాయంగా తమ ప్రాణాలను వదిలారని బ్రిటిష్ వలసవాదానికి వ్యతిరేకంగా వారి పోరాటమే మనకు స్ఫూర్తిదాయకమని మనస్ఫూర్తితో పెట్టుబడిదారీ విధానాలకు విద్యా ప్రవేటికనకు విద్యార్థులంతా ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాయ్స్ హై స్కూల్ ప్రిన్సిపాల్ సురేందర్,టీచర్స్,విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

**భూపాలపల్లి, నేటిధాత్రి:** మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ ను డిమాండ్ చేసిన మహేందర్ భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ కలిసి బిఆర్ఎస్ పార్టీ పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి పోలవేని మహేందర్ వార్డులలో నెలకొన్న సమస్యల గురించి మెమొరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలోని గణేష్ చౌక్ నుండి శాంతినగర్ మీదుగా ఖాసింపల్లి వరకు రోడ్డుకు ఇరువైపుల ఉన్నటువంటి



పిచ్చిచెట్లను చెత్తా చెదారం సైడ్ డ్రైనేజీలో ఉన్నటువంటి చెత్తా తుంగ వలన రోడ్డు వెంబడి వెళ్లె కాలనీవాసులు తీవ్ర దుర్వాసన వలన అనారోగ్యానికి గురౌతున్నారు. చెత్తా మొత్తం పేరుకుపోవడం వలన జంతువులు సైర్యవిహారం చేస్తున్నాయి. అంతేకాకుండా హరితహారంలో భాగంగా రోడ్డుకు ఇరువైపుల చెట్లను నాటించడం జరిగినది వాటికి ట్రీగార్డ్స్ లేకపోవడం వలన పశువులు వాటిని నాశనం చేస్తున్నాయి. చెట్లకు రక్షణగా ట్రీగార్డ్స్ ఏర్పాటు చేయాలి రోడ్డుకు ఇరువైపుల ఉన్నటువంటి చెత్తా, చెదారం లేకుండా శుభ్రపరుచాలి సైడ్ డ్రైనేజీలో పేరుకుపోయినటువంటి చెత్తను తుంగను తొలిగించి మురికి నీరు సక్రమంగా వేల్లేవిధంగా చర్యలుతీసుకోవాలి. సెగ్గంపల్లి రోడ్డు మధ్యలో వాటర్ పైప్ లైన్ లీకేజి వలన మెయిన్ రోడ్డుపై గుంతలు ఏర్పడి వాహనాదారులకు ఇబ్బందిగా ఉన్నది అదేవిధంగా రోడ్డు మధ్యలో గతంలో బోరుబావి ఉన్నది దానిని అసంపూర్తిగా పూడ్చినారు దీనవలన అది గుంతగా ఏర్పడి ఉన్నది అట్టి బోరుబావిని పూర్తిగా మూసివేయడంతో పాటు వాటర్ పైప్ లైన్ త్వరితగతిన మరమ్మత్తులు చేపట్టాలి మున్సిపాలిటీ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో అర్బన్ పార్టీ యూత్ మాజీ అధ్యక్షులు సింగనవేణి చిరంజీవి అర్బన్ యూత్ ఉపాధ్యక్షులు రాపాల రాకేష్ 21 వ వార్డు అధ్యక్షులు ఆంగోతు తిరుపతి జిల్లా యూత్ నాయకులు జోరు రాజ్ కుమార్ ఆకుదారి మనోహర్ 20వ వార్డు యూత్ అధ్యక్షులు వంశీ 3వ వార్డు యూత్ అధ్యక్షులు మల్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సంఘ భవనానికి భూమి పూజ....

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం తాడూరు గ్రామంలో మహిళలు నాయకుల ఆధ్వర్యంలో గ్రామంలో మహిళా సంఘ భవనానికి భూమి పూజ చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తూ మహిళల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల గురించి అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి మహిళలను అభివృద్ధిలో ముందు ఉంచుతున్నారని ఇందులో భాగంగా మహిళలకు పొదుపు సంఘాల వారికి ఈరోజు తాడూరు గ్రామంలో మహిళ సంఘాల భవన భూమి పూజ కార్యక్రమాన్ని చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఇలా మా భవన నిర్మాణ.నానికి సహకరించి నిధులు మంజూరు చేయించిన వారికి మాకు సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి భవన.నిర్మాణ కార్యక్రమంలో. మహిళా



సంఘాల మహిళలు ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రేవెల్లి ఓదెలు

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** ఎరుకల జాతి చైతన్యం కోసం, ఎరుకల ప్రజా సమితి ,ఎరుకల మహిళా సమితి బలోపేతం కోసం,జాతి ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తానని తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన సందర్భంగా రేవెల్లి ఓదెలు అన్నారు. తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రేవెల్లి ఓదెలు ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు కేంసారం తిరుపతి నియామక పత్రాన్ని ఓదెలు కు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు



తిరుపతి, మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుష్ప, సహాయ కార్యదర్శి కుమారస్వామి, నిజాంబాద్ జిల్లా అధ్యక్షులు సాయిలు, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నగేష్ , కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పోశయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మీ గ్రామం మీ చేతుల్లో...సమాజ శ్రేయస్సు కొరకు కలసి పనిచేదాం...

**కేసముద్రం సీఐ సత్యనారాయణ... ఎస్సై క్రాంతి కిరణ్**

**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం వట్టణ పోలీసుల ఆధ్వర్యంలో సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ, రోడ్డు ప్రమాదాల నివారణ, మత్తు పదార్థాల నిర్మూలన, సైబర్ నేరాలపై అవగాహన కల్పించేందుకు కేసముద్రం విలేజ్ రెడ్డి పరపతి సంఘం భవనంలో కేసముద్రం సీఐ సత్యనారాయణ, ఎస్సై క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. గ్రామంలోని ప్రజాప్రతినిధులు వార్డ్ కౌన్సిలర్లు, విద్యార్థినీ విద్యార్థులు ప్రజలు యువకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన ముఖ్యమైన మూడు అంశాల గురించి సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రమాదాల ప్రధాన కారణాలు, నిర్లక్ష్యం వల్ల కలిగే ప్రాణ నష్టం గురించి వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్





ధరించాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. "ఆరైవ్ అలైవ్ " కార్యక్రమం ద్వారా సురక్షిత ప్రయాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించేందుకు, గతంలో సీసీ కెమెరాల సహాయంతో ఛేదించిన కేసుల గురించి వివరించారు. గ్రామాల్లో, పట్టణాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు నేర నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుందని, ఒక్క సీసీ కెమెరా 100 మందితో సమానంగా పరిగణించాలని ప్రతి గ్రామంలో విస్తృతంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. డ్రగ్స్ గంజాయి వాడకం యువత భవిష్యత్తు ఎలా దెబ్బతింటుందో వివరిస్తూ, మత్తు పదార్థాలపై ప్రత్యేకంగా ఒక్కొనించి వివరించారు. గ్రామ స్థాయిలోనే డ్రగ్స్ నిర్మూలనకు ప్రజాప్రతినిధులు ముందుండాలని, యువతను సరైన మార్గంలో నడిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళలు, చిన్నారుల భద్రత, సైబర్ నేరాలపై కూడా అవగాహన కల్పించారు. ఓటీపీలు, బ్యాంక్ వివరాలు ఎవరితోనూ పంచుకోకూడదని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 100 మరియు సైబర్ క్రైమ్ ఫిర్యాదుల కోసం 1930 హెల్ప్ లైన్ నంబర్లను వినియోగించాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, భద్రత కోసం ప్రతి ఒక్కరూ పోలీసు లాగా భావించి బాధ్యతాయుతంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు వార్డ్ కౌన్సిలర్ వేముల భారతి శ్రీనివాస్ రెడ్డి, కనుకుల సుభద్ర రాంబాబు, మార్కెట్ డైరెక్టర్ సంకేపల్లి నారాయణరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్ ముదిరెడ్డి రగోతం రెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొని పోలీస్ శాఖ వారు సూచించిన మూడు అంశాలలో ఒకటి సీసీ కెమెరాల ఏర్పాటు పై కే సముద్రం విలేజ్ ప్రజా ప్రతినిధులు వార్డు కౌన్సిలర్లు వారి వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఈ కార్యక్రమంలో తెలియజేయడం జరిగింది.



**అవగాహన కార్యక్రమంలో విద్యార్థిని సాక్షర...** సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ రోడ్డు ప్రమాదాల నివారణ మత్తు పదార్థాల నిర్మూలన మనందరి బాధ్యత అని విద్యార్థిని సాక్షర మంచి సందేశాన్ని ఇవ్వడం జరిగింది, రోడ్డు ప్రమాదాల పట్ల వాహనదారులు తప్పనిసరి హెల్మెట్ ధరించి వాహనం నడపాలని నిర్లక్ష్యం వహిస్తే ఆ కుటుంబం వీధిన పడుతుందని మాలాంటి చిన్నారులు చదువుకు దూరం అవుతారని బాధ్యత తెలిసిన పెద్దవాళ్లు హెల్మెట్ ధరించడం పై నిర్లక్ష్యం ఎందుకు వహిస్తారో అర్థం కావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు . మైనర్లను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉండాలని ధూమపానానికి బానిసలు అవుతున్నారని తల్లిదండ్రులు నిర్లక్ష్యం వహించకూడదని హితో పలికారు. ముఖ్యంగా చిన్నపిల్లలను కిరాణా షాపులకు పంపకూడదని వారికి రోడ్డు భద్రత పై అవగాహన ఉండదని ఎట్టి పరిస్థితుల్లో వారిని రోడ్లపైకి పంపకూడదని విద్యార్థిని సాక్షర మంచి సందేశాన్ని ఇవ్వడంతో సభలో ఉన్న వారంతా విద్యార్థిని మంచి అవగాహనతో మూడు అంశాలపై చక్కగా మాట్లాడిన విద్యార్థినిని సాక్షరను ప్రశంసించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పోలేపల్లి వెంకట్ రెడ్డి,కము టం సురేందర్, కముటం శ్రీధర్, చింతనూరి సతీష్, కముటం స్వామి, రడం వెంకన్న, కాటం రామ్ రెడ్డి, మహిళలు, యువకులు విద్యార్థిని విద్యార్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్టులతో బీజేపీ నాయకులను భయపెట్టలేరు

**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల నాయకుడు ఊర నవీన్ రావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ ముట్టడిని ఆపడానికి ముందస్తు అరెస్టు చేయడం సరికాదు 2023 లో తెలంగాణ రాష్ట్రము లో అధికారం లోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ లకు చట్ట బద్దత కల్పిస్తాం అని నమ్మబలికి అధికారం లోకి వచ్చాక 6 గ్యారెంటీ లను అమలు చేయడం లేదు అని భారతీయ జనతా పార్టీ ఈ రోజూ అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వగా ఈ కార్యక్రమం కి వెళ్లకుండా ఈ ప్రభుత్వం ముందస్తు అరెస్ట్ లు చేయిస్తుంది బీజేపీ




ఆధ్వర్యంలో ముందు ముందు ఇంకా ప్రజా సమస్య లపై 6 గ్యారెంటీ లను అమలు చేసే వరకు అలుపెరుగని పోరాటం చేస్తాం ఈ ముందుస్తూ అరెస్ట్ లతో బీజేపీ ని బయపెట్టలేరు

# ప్రజా ప్రభుత్వం...ప్రజా బడ్జెట్ ను ప్రవేశ పెట్టింది..

**తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి దోహద పడే చక్కటి బడ్జెట్ ఇది..... గత ప్రభుత్వం 8లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది.... బడ్జెట్ లో రెండవ సింహ భాగం అప్పులకు మిత్తిలు కట్టెందుకే ఖర్చు అవుతుంది.... ప్రదానంగా సోషల్ సర్వీస్ పైన లక్షా 06వేల కోట్లు ఖర్చు..... 6గ్యారెంటీల అమలుకు 50వేల 713 కోట్ల కేటాయింపు..... వ్యవసాయానికి పెద్ద పీట వేస్తూ నిధుల కేటాయింపు జరిగింది..... ప్రతిపక్షాలు ఉనికి కోసమే చౌకబారు విమర్శలు చేస్తున్నారు..... ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ కొత్త పథకాలకు శ్రీకారం.... రాష్ట్రంలోని కోటి 15లక్షల కుటుంబాలకు ఇందిరమ్మ భీమా పథకం వర్తింపు..... ఈ ఏడాది కొత్తగా 2లక్షల పెన్షన్లు మంజూరు.....**

**రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ఊయోగపడే బడ్జెట్ ను రూపొందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క లకు మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు ధన్యవాదాలు తెలిపారు.**





**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:** మొగుళ్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి దోహదడే బడ్జెట్ అని కొనియాడారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 3లక్షల 24వేల కోట్ల బడ్జెట్ లో సోషల్ సర్వీస్ పైన లక్షా 05 వేల ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. రెండవ సింహ భాగం అప్పులకు మిత్తిలు కట్టెందుకే ఖర్చు అవుతున్నాయన్నారు. అలాగే 6గ్యారెంటీల అమలుకు 50వేల 713కోట్లు కేటాయించినట్లు తెలిపారు. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యతనిచ్చి నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. ప్రతిపక్షాలు ఉనికి కోసమే బడ్జెట్ పై విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10ఏళ్ళు అధికారంలో ఉండి 8లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందన్నారు. గడిచిన 12ఏళ్లలో తెలంగాణకు ఒక్క రూపాయి ఇవ్వని బీజేపీ కూడా బడ్జెట్ పై విమర్శలు చేయడం విడ్డురంగా ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి చట్టబద్దంగా, న్యాయబద్దంగా వచ్చేవి కాకుండా అదనంగా ఒక్క రూపాయి అయినా ఇచ్చారో బీజేపీ మంత్రులు, ఎంపిలు ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటూ సవతి తల్లి ప్రేమ చూపుతోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటూ కూడా కొత్త పథకాలకు శ్రీకారం చూడుతోందని తెలిపారు. రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు ఇందిరమ్మ భీమా పథకాన్ని వర్తింపజేయనున్నట్లు వెల్లడించారు. ఈ పథకం ద్వారా ప్రతీ కుటుంబానికి 5లక్షల భీమా సదుపాయం కలగనుందని తెలిపారు. ఈ పథకం దేశంలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్రంలో అమలు కాబోతుందని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. దేశంలోనే ఎక్కడా లేనన్ని గురుకులాలు మన రాష్ట్రంలోనే ఉన్నాయని, యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు తోడు ఈ విద్యా సంవత్సరం నుండి తెలంగాణ పబ్లిక్ పాఠశాలలను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఇందులో భాగంగానే విద్యారంగానికి అధిక మొత్తంలో నిధులు కేటాయించినట్లు తెలిపారు. అలాగే రాష్ట్రంలో ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 2లక్షల పెన్షన్లు మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజా బడ్జెట్ రూపొందించిన సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కలకు రాష్ట్ర ప్రజల పక్షాన ఆమె ధన్యవాదాలు తెలిపారు.

# భూభారతి చట్టంలో విలేజి సర్వేయర్లతో రైతుల కష్టాలు తీరేనా

**ఎన్ని ప్రభుత్వ చట్టాలు మారిన రైతులకు న్యాయం జరగడం లేదు...**

**ఈ ప్రభుత్వం హామీలతోయువకులను రైతులను మోసం చేస్తుంది. ధర్మ సమాజ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండే రవి**



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంలో భూపాలపల్లి జిల్లాలో లైసెన్స్ సర్వేయర్లకు 200 మందికి శిక్షణ ఇచ్చి 170 మందిని సెలెక్ట్ చేసుకొని, రైతుల సమస్యలు పరిష్కరించాలని సీ.ఎం చేతుల మీదుగా వారికి లైసెన్స్ సర్వేయర్లుగా ఎంపిక చేసినారు. కానీ విలేజికి ఇద్దరిని కేటాయించి 40 వేల పారితోషకం ఇవ్వడానికి గవర్నమెంటు నిర్ణయించింది. వీరికిచ్చిన లైసెన్స్ కాలపరిమితి రెండు సంవత్సరాలు కొందరికి ఒక సంవత్సరం అయిపోయింది ఆ విలేజిలో సర్వే రెండు మూడు నెలలైనా జరగవచ్చు అందుకు యువకులు ముందుకు రావడం లేదు నోటిఫికేషన్ ఇచ్చి తీసుకుంటే భవిష్యత్తులో వీరికి ఉద్యోగ భద్రత కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంటుంది. కనుక అలా చేయలేదు. అయినా వీరిని వీధుల్లోకి తీసుకోకపోవడం వల్ల నిజమైన రైతుల భూములు గతంలో రెవెన్యూ వారు .చేసిన తప్పుల వల్ల వేరే వారి పేరు మీదికి మారాయి .సంవత్సరాలు గడుస్తున్న వారికి రైతుబంధు కానీ రైతు భరోసా కానీ అందడం లేదు. అర్హత కలిగిన రైతులకు వారి భూమి వారి పేర పట్టాకు ఎక్కి ఉంటే రైతు భరోసా కింద డబ్బులు జమ అయ్యి ఉండేవి. ఈ రైతు భరోసా నిధుల విడుదల వల్ల కొంతమంది రైతులు సంతోషపడుతున్నారు. కొంతమంది రైతులు దుఃఖపడుతున్నారు. ఈ ప్రభుత్వం యువకులను, రైతులను మోసం చేస్తుంది. హామీలు ఇచ్చాడు తప్ప అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. అందుకు వచ్చే ఎలక్షన్లలో ప్రజల చేతిలో గుణపాఠం తప్పదు అని ధర్మ సమాజ్ పార్టీ నుండి హెచ్చరిస్తున్నాం

# ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల గడువును పెంచాలి.



ఎంపీడీవో జయశ్రీ కి వినతిపత్రం అందజేత.

**చిట్యాల, నేటిధాత్రి:** రాష్ట్ర వ్యాప్తంగాఎస్సీ కులస్తులకు జీవనోపాధి కల్పించి వారి అభివృద్ధి చెందుటకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలను అందించుటకు ఈనెల 24 వరకు ఉన్న గడువును డా. బి. ఆర్.అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 వరకులి పొడిగించాలని మరియు వ్యాపారానికి సంబంధించిన యూనిట్లను కూడా ప్రవేశపెట్టి ఎక్కువ యూనిట్లను పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్యలి కోరారు.అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు ఆధ్వర్యంలో చిట్యాల ఎంపీడీవో జయశ్రీకి ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల గడువును పెంచుతూ అదనంగా వ్యాపారానికి సంబంధించినవి యూనిట్లను పెంచాలని కోరుతూ వినతిపత్రం అందించడం జరిగింది, రెండు రోజులు సెలవులు ఉండటం వల్ల సర్టిఫికెట్లు కులంఅందక ఇంకా చాలామంది దరఖాస్తు చేసుకోవాలని అందుకు భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 వరకు గడువు పొడిగించాలనిలి అన్నారు. అలాగే ఎస్సీ కులస్తులు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కువ జనాభా ఉన్నారని ఎస్సీ కార్పొరేషన్ రుణాలను ఎక్కువ యూనిట్లను అందించాలని అన్నారు. వారు దరఖాస్తు చేయడానికి కులము ఆదాయం సర్టిఫికెట్లులి తప్పనిసరి కాబట్టి రెండు రోజులు సెలవులు ఉండడం వలన రెవెన్యూ కార్యాలయం నుండి సర్టిఫికెట్లు అందక చాలామంది కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేయలేకపోయారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము జిల్లా కలెక్టర్ ఆలోచన చేసి గడువును పెంచాలని కోరారు. వినతి పత్రము ఇచ్చిన వారిలో అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు మాదిగ జాగృతి సంఘం మండల ప్రధాన కార్యదర్శి నేరెళ్ల రమేష్ మండల కార్యదర్శి రత్న రమేష్ అంబేద్కర్ సంఘం మండల నాయకులు జీడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్, సుఖదేవ్, రాజ్ గురు నేటి యువతకు ఆదర్శం

**నెక్కొండ, నేటిధాత్రి:** నెక్కొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో అమర వీరులు భగత్ సింగ్, సుఖదేవ్ థాపర్, రాజ్ గురు 95వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి



నివాళులర్పించారు.కార్యక్రమంలో సిపిఐ నాయకులు మాట్లాడుతూ, భగత్ సింగ్ వంటి విప్లవ వీరులు దేశ స్వాతంత్ర్య పోరాటంలో పోషించిన పాత్రను ఎప్పటికీ మరువలేమన్నారు. అతి చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణాలర్పించిన వారి త్యాగం నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. స్వార్థ రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడటమే వారికి అందించే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని మహనీయులకు ఘన నివాళులర్పించారు.

# జర్నలిస్టులపై దాడి సమాజానికి ప్రమాదం

**చేవెళ్ల ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన ఎం.జే.ఎఫ్ నాయకులు...**

**జర్నలిస్టులపై దాడికి పాల్పడినవారిని రిమాండ్ చెయ్యాలి... ఎంజేఎఫ్ చేవెళ్ల డివిజన్ కన్వీనర్ మహేష్ ఆశిగారి..... రాజకీయ ఒత్తిళ్లతోనే పోలీసుల జాప్యం.... జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి....**

**చేవెళ్ల, నేటిధాత్రి:** షాబాద్ మండలంలో దళిత జర్నలిస్టులపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ చెయ్యాలని, జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని ఎంజేఎఫ్ ( మాదిగ జర్నలిస్ట్ ఫోరం ) చేవెళ్ల డివిజన్ కన్వీనర్ మహేష్ ఆశిగారి జర్నలిస్టులతో కలిసి చేవెళ్ల ఆర్డీవో పార్థసింహారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జర్నలిస్టులపై దాడులు ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమని,



వాస్తవాలను వెలుగులోకి తెచ్చే కలం సైనికులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం, సమాజంపై ఉందని ఆయన అన్నారు. క్షేత్రస్థాయిలో వార్తలు సేకరించే రిపోర్టర్లపై భౌతిక దాడులు, బెదిరింపులు, ఆన్లైన్ వేధింపులు పెరిగిపోతున్నాయని, ఇదే కోణంలో షాబాద్ మండలంలో దళిత జర్నలిస్టులపై దాడి జరిగిందని అన్నారు. దాడికి పాల్పడిన వారిపై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి 20 రోజులు కావస్తున్న నిందితులను రిమాండ్ చెయ్యకుండా రాజకీయనాయకులకు పోలీసులు కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు. అధికారులు కేసు పురోగతిలో కాలయాపన చేస్తుండటంతో నిందితులు సాక్షులను, ఆధారలను తారుమారు చేసే అవకాశం ఉందన్నారు. జర్నలిస్టులపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ చెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. అంతే కాకుండ విధినిర్వహణలో ఎన్నో కష్టాలకోర్చి అనేక వాస్తవిక స్థితిగతుల సమాచారాన్ని ప్రజలకు చేరవేసే జర్నలిస్టులకు సమాజంలో ఎంతో గౌరవం ఉంటుంది. కానీ అదేస్థాయిలో వారు ఎన్నో ఒత్తిళ్లను తట్టుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో భాగంగా తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి నిగ్గు తేల్చే నిజాలను ప్రజల ముందుంచుతారు. అలాంటి జర్నలిస్టులపై బెదిరింపులు, నిర్బంధాలు, దాడులు, అపహరణ, హత్యలు లాంటి సంఘటనలు పెరిగిపోతున్నాయని, ఇలాంటి దాడులను ప్రతి ఒక జర్నలిస్టు ఖండించి, మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కో. కన్వీనర్ నర్సాని రమేష్, జర్నలిస్టులు నరేందర్, అమర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కోహిర్‌లో భారత్ పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవం

**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ నియోజకవర్గం, సంగారెడ్డి జిల్లా, కోహిర్ మండల కేంద్రంలోని హెచ్‌పి పెట్రోల్ బంక్‌కు ఎదురుగా బుధవారం కిరణ్ మాధవ్ రెడ్డి తన బృందంతో కలిసి భారత్ పెట్రోల్ బంక్‌ను ప్రారంభించారు.
ఈ సందర్భంగా మాధవ్ రెడ్డి మాట్లాడుతూ, వినియోగదారులకు నాణ్యమైన పెట్రోల్, డీజిల్ అందిస్తామని చెప్పారు.కోహిర్ మండలానికి చెందిన పెట్రోల్,




డీజిల్ వినియోగదారులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

# భగత్ సింగ్ జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలి



ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు దిడ్డి పార్థసారథి

**నర్సంపేట, నేటిధాత్రి:** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో విప్లవ వీరుడు భగత్ సింగ్ 96వ వర్ధంతి సందర్భంగా ఏఐఎస్ఎఫ్ (అఖిల భారత విద్యార్థి సమాఖ్య) ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు ఘటించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు దిడ్డి పార్థసారథి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో యుక్తవయసులోనే బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన ధైర్యశాలి భగత్ సింగ్ అని తెలిపారు. చిరునవ్వుతో ఉరికంబం ఎక్కిన మహా వీరుడు భగత్ సింగ్ అని అన్నారు. భగత్ సింగ్ జీవితం భారత యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. భగత్ సింగ్ జయంతి, వర్ధంతులను కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని, అలాగే భగత్ సింగ్‌కు దేశ అత్యున్నత పురస్కారం భారత్ రత్న ప్రదానం చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. భగత్ సింగ్ వంటి మహనీయుల త్యాగాలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత పాలకులదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు జేరిపోతుల జనార్ధన్, కుమ్మరి సాగర్, డివిజన్ నాయకులు అరె పవన్, కిరణ్, నవీన్, ఉదయ్, సుకుమార్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ దళాల్లో అవకాశాలపై అవగాహన కార్యక్రమం

▶▶ జీడీసీఏ నర్సంపేట కళాశాలలో నిర్వహణ




**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేటలోని జీడీసీఏ నర్సంపేట కళాశాలలో సాయుధ దళాలలో ఉన్న ఉద్యోగ అవకాశాలపై అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ పర్యవేక్షణలో, ఎన్‌సీసీ కేర్‌టేకర్ జరుపుల రాజీవ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ దేశసేవ ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థి దశ నుంచే దేశ సేవలో భాగస్వాములు కావాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. అందుకు ఎన్‌సీసీ ఉత్తమమైన మార్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు భారత సాయుధ దళాలలో కెరీర్ అవకాశాలు, నియామక విధానాలు, అవసరమైన అర్హతలు మరియు దేశ సేవ యొక్క ప్రాముఖ్యత గురించి వివరణాత్మకంగా తెలియజేశారు. ముఖ్యంగా ఎన్‌సీసీ కేడెట్లకు ఈ కార్యక్రమం ప్రేరణాత్మకంగా నిలిచింది. సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలనే ఉత్సాహాన్ని కేడెట్లు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు సాయుధ దళాల్లో అవకాశాలపై పూర్తి అవగాహన పొందడంతో పాటు తమ భవిష్యత్తు లక్ష్యాలపై స్పష్టత సాధించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, ఎన్‌సీసీ విభాగం కీలకపాత్ర పోషించారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

▶▶ సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి సభ



**నర్సంపేట, నేటిధాత్రి:** విప్లవ వీరుడు భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, దేశ స్వాతంత్ర్యం కోసం చిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసిన మహా వీరుడు భగత్ సింగ్ అని అన్నారు. జలియన్‌వాలాబాగ్ ఘటనతో ప్రభావితమైన ఆయన స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. పార్లమెంటుపై పొగబాంబులు విసిరి బ్రిటిష్ పాలకులను హెచ్చరించారని, కోర్టును తన సిద్ధాంతాలను ప్రజలకు చేరవేసే వేదికగా ఉపయోగించుకున్నారని చెప్పారు. మతోన్మాదం దేశానికి ప్రమాదకరమని అప్పుడే భగత్ సింగ్ హెచ్చరించారని, అలాంటి మతోన్మాద ఆలోచనలను తిప్పికొట్టాలని అన్నారు. ఉరిశిక్ష సమయంలో కూడా భయపడకుండా తాను చనిపోతే వేలాది మంది భగత్ సింగ్‌లు పుడతారని ఆయన చెప్పారని గుర్తు చేశారు. ఈ దేశంలో కుల, మత, పేద, ధనిక తారతమ్యాలు లేకుండా సమాన సమాజం కోసం సోషలిజమే మార్గమని భగత్ సింగ్ ఆశయమని తెలిపారు. భగత్ సింగ్ ఆశయ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తూ యువత సమస్యలపై పోరాటాలు కొనసాగిస్తున్నామని అన్నారు. భగత్ సింగ్‌కు భారతరత్న ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులు, యువత భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, సీపీఎం పట్టణ కార్యదర్శి, 10వ వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్, పట్టణ కమిటీ సభ్యులు కలకోట అనిల్, ఎండీ ఫరీదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, లక్కరాజు, హన్మకొండ సంజీవ, విలియం కెరీ, శివ, నర్సింహరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల గడువును పెంచాలి

అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** రాష్ట్ర వ్యాప్తంగాఎస్సీ కులస్తులకు జీవనోపాధి కల్పించి వారి అభివృద్ధి చెందుటకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలను అందించుటకు ఈనెల 24 వరకు ఉన్న గడువును డా. బి. ఆర్.అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 వరకు పొడిగించాలని మరియు వ్యాపారానికి సంబంధించిన యూనిట్లను కూడా ప్రవేశపెట్టి ఎక్కువ యూనిట్లను పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గారిని ఆయన కోరారు. సోమవారం రోజున గారికి ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల గడువును పెంచుతూ అదనంగా వ్యాపారానికి సంబంధించినవి యూనిట్లను పెంచాలని కోరారు. అనంతరం మంగళపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ కులస్తులకు జీవనోపాధి కల్పిస్తూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలను అందించుటకు ఈనెల 17నుండి 24 వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు కానీ రెండు రోజులు సెలవులు ఉండటం వల్ల సర్టిఫికెట్లు కులం ఆదాయం అందక ఇంకా చాలామంది దరఖాస్తు చేసుకోవాలని అందుకు భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి ఏప్రిల్ 14 వరకు గడువు పొడిగించాలని అన్నారు. అలాగే ఎస్సీ కులస్తులు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కువ జనాభా ఉన్నారని ఎస్సీ కార్పొరేషన్ రుణాలను ఎక్కువ యూనిట్లను అందించాలని అన్నారు. వారు దరఖాస్తు చేయడానికి కులము ఆదాయం సర్టిఫికెట్లు తప్పనిసరి కాబట్టి రెండు రోజులు సెలవులు ఉండడం వలన రెవెన్యూ కార్యాలయం నుండి సర్టిఫికెట్లు అందక చాలామంది కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేయలేకపోయారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము జిల్లా కలెక్టర్ గారు ఆలోచన చేసి గడువును పెంచాలని కోరారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడే జాబ్ మేళా

నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.సంతోష్ కుమార్




**పరకాల, నేటిధాత్రి:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరకాల ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో మార్చి 24న మంగళవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.సంతోష్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాకు హెటిరో ఫార్మా,శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్,సత్యం స్కిల్ డెవలప్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్,విన్సోల్ ఎడ్యుకేషనల్ సొసైటీ,ది ఎంపైర్ గ్రూప్ (ఏ.డివిజన్.ఆఫ్ ఇంపల్స్),ప్రతాప్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్, నిర్మాణ్ ఆర్గనైజేషన్, ఎక్సరేట్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్,పేటీఎం కంపెనీల ప్రతినిధులు హాజరై నిరుద్యోగులకు ఇంటర్వ్యూ నిర్వహించి ఉద్యోగానికి ఎంపిక చేస్తారని తెలిపారు. ఈ జాబ్ మేళాకు ఆసక్తిగల నిరుద్యోగ యువతీ యువకులు ఏదైనా ఇంటర్, డిగ్రీ,పీజీ,డిప్లమా,బి.ఫార్మసీ,డి.ఫార్మసీ,బి.టెక్ విద్యార్హతలు కలిగి తమ బయోడేటా,ఆధార్,2 పాస్ ఫోటోలు మరియు విద్యార్హతలు గల పత్రాలతో ఈనెల 24న ఉదయం 11 గంటలకు హాజరు కావాలన్నారు. ఇలాంటి మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,మరిన్ని వివరాలకు 8184809687,9849767362,9948915486 గల నెంబర్ లకు సంప్రదించాలని కోరారు.

# ఎమ్మెల్యే సహకారంతో సిసి రోడ్లకు శ్రీకారం...

▶▶ గ్రామ సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్



**కొల్చారం, నేటిధాత్రి:** కొల్చారం మండలం రాంపూర్ గ్రామంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ కింద సీసీ రోడ్డు నిర్మాణ పనులు కోసం మూడు లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని గ్రామ సర్పంచ్ సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ తెలిపారు. సిసి రోడ్ పనులను సర్పంచ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. మూడు లక్షల నిధులు మంజూరు చేయడంపై సునీత రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీశైలం, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పోచయ్య, వార్డు సభ్యులు బాలమణి, మంగమ్మ సాయిలు, రాందాస్, నాగేందర్, నాయకులు గురు ప్రసాద్, ప్రశాంత్, ముదిరాజ్ తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు

▶▶ 25వ వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్ పర్సన్





**నర్సంపేట,నేటిధాత్రి:** మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య పనుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ సంబంధిత అధికారులను ఆదేశాలు జారీచేశారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ సోమవారం పర్యటించారు. వార్డులో మున్సిపల్ కార్మికులు చేపడుతున్న పారిశుద్ధ్య పనులను ఆమె ప్రత్యక్షంగా పరిశీలించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వార్డుల్లో ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే గుర్తించి పరిష్కరించాలని మున్సిపల్ శానిటైజేషన్ అధికారులకు మరియు సిబ్బందికి సూచించారు. పారిశుద్ధ్య పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ పట్టణంలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు.

# నేటి నిరసన ప్రదర్శనలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

▶▶ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ పిలుపు

▶▶ మోడల్ కస్తూరిబా పాఠశాల ఉపాధ్యాయులకు ఆరోగ్య పథకం వర్తింపచేయాలి

▶▶ సమస్యల సాధనకై మన కోసం మనం ప్రజాస్వామ్య యుతంగా చేసే నిరసన కథనరంగాన్ని తలపించాలని పిలుపు




**కేసముద్రం, నేటిధాత్రి:** రాష్ట్ర టి పి టి ఎఫ్ పిలుపు మేరకు మార్చి 24వ తేదీన అన్ని జిల్లా కలెక్టరేట్ల ముందు నిర్వహించబోయే నిరసన కార్యక్రమంలో కథన రంగాన్ని తలపించేలా, ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ మార్చి 24న నిర్వహించబోయే నిరసన కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సురేందర్ మాట్లాడుతూ.. తెలంగాణ విద్యా కమిషన్ స్పష్టంగా విద్యాశాఖకు కనీసం 18% శాతం నిధులు కేటాయించాలని సూచించినప్పటికీ, ప్రభుత్వం ఆ సూచనలను పూర్తిగా పెడ చెవిన పెట్టి కేవలం 8.24% శాతం మాత్రమే బడ్జెట్ కేటాయించడం విద్యా రంగంపై నిర్లక్ష్యాన్ని స్పష్టం చేస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా జూలై 2023 నుంచి పెండింగ్‌లో ఉన్న 5 డీఏలను, పీఆర్సీ ని అమలు చేయాలని మోడల్ స్కూల్ ,కస్తూర్బా విద్యాలయాల ఉపాధ్యాయులకు ఆరోగ్య పథకం వర్తింపచెయాలనీ,2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ పథకం అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు కూడా సమయం వచ్చినప్పుడు తమ సత్తా చాటాలని, సంఘం ఇచ్చిన పిలుపుకు తక్షణమే స్పందించి అందరూ విధిగా నిరసన కార్యక్రమంలో పాలుపంచుకోవాలని తద్వారా ప్రభుత్వానికి మన సంఘటిత బలాన్ని చూపించి సమస్యల పరిష్కారాన్ని కోరాలన్నారు. మన ఐక్యతే మన బలమని మనం బలంగా ఉంటేనే ప్రభుత్వాలు మన సమస్యలు పరిష్కరిస్తాయనే విషయాన్ని ఎప్పుడూ మరవరాదని సూచించారు. ఈ కార్యక్రమంలోమండల కార్యదర్శి వీసం నర్సయ్య, అప్పాల నాగరాజు, వెలమాల భాస్కర్ లు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్..




**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ముందస్తుగా బిజెపి నాయకులను అరెస్టు చేసిన తంగళ్ళపల్లి పోలీసులు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రరావు పిలుపుమేరకు. అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వగా. ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకొని అరెస్టు చేసిన తంగళ్ళపల్లి పోలీసులు. ఇందులో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు అంకిరెడ్డిపల్లి. సర్పంచ్ రాజిరెడ్డి మాట్లాడుతూ. రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు ఇచ్చిన పిలుపుమేరకు చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా మమ్మల్ని ముందస్తుగా అరెస్టు చేయడం స్టేషన్లో నిర్బంధించడం. తగదని రాష్ట్రంలో ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలియజేయడం ప్రజల తరపున ప్రతిపక్షాల హక్కు అని తెలియజేస్తూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజల తరపున పోరాటం చేయడంతో మా బాధ్యత అని. రాష్ట్రంలో జరుగుతున్న సమస్యలపై ప్రశ్నించే హక్కు ప్రజలందరికీ ఉంటుందని. వాటిపై నిరసన తెలియజేయటానికి బయలుదేరుతుంటే మమ్మల్ని అరెస్టు చేయడం అని ప్రజాస్వామ్యకం అని తెలియజేస్తూ ప్రజలు ప్రజలకు అడిగే హక్కు ఉంటుందని ముందస్తు అరెస్టును బిజెపి ఆధ్వర్యంలో ఖండిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. అరెస్ట్ అయిన వారిలో. బీ.జే.వై.ఎం. జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి. బిజెపి నాయకులు లింగారెడ్డి. నాయకులు తదితరులు ఉన్నారు

# పట్టణంలోని ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు



చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్
ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభం

**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట పట్టణంలోని ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు అందిస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేట మున్సిపాలిటీ కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల మహిళలు మరియు పట్టణంలోని 25వ వార్డు మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ తెలంగాణలో మహిళా సాధికారత మరియు మహిళల ఆత్మగౌరవానికి ఇందిరమ్మ చీరల పంపిణీ ఒక నిదర్శనమని తెలిపారు. మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. తెలంగాణలో ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం ఒక సంప్రదాయమని, అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిందని పేర్కొన్నారు. ఇందిరమ్మ చీరలు కేవలం బహుమతి మాత్రమే కాకుండా మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తాయని తెలిపారు. నర్సంపేట పట్టణంలోని ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యులకు కీలక శిక్షణ: గ్రామాభివృద్ధికి ఎంపీడీవో సూచనలు



**జహీరాబాద్, నేటిధాత్రి:** న్యాల్కల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం వార్డు సభ్యుల తొలి బ్యాచ్ శిక్షణను ఎంపీడీవో ఇంచార్జ్ నరేష్ కుమార్ నిర్వహించారు. గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర ఎంతో కీలకమని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై పూర్తి అవగాహన కలిగి ప్రజలకు చేరవేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సౌజన్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.


నేటిధాత్రి 9
NETI DHATHRI
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు
ఆహ్వానం
పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.
"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....
మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444
మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999
సంప్రదించవలసిన చిరునామా..
Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034


"నేటిధాత్రి" 21వ వసంతపు తోరణం
చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ "21వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....
21st ANNIVERSARY 2004-2025
వసంతాల అక్షరోద్యమం
మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444
మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

# ఈ పండు ఎప్పుడైనా తిన్నారా.. ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?

సాధారణంగా పండు ఏదైనా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రకృతి సిద్ధంగా లభ్యమయ్యే పండువల్ల ప్రయోజనాలే ఎక్కువగా ఉంటాయి. అయితే ఈ ప్రయోజనాలు కొన్ని పండ్లలో ఎక్కువగా, కొన్ని పండ్లలో తక్కువగా ఉంటాయి. ఇలా ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు ఉండే పండ్లలో పంపర పనస ఒకటి. ఈ పంపర పనస పండు అచ్చం బత్తాయిని పోలి, పరిమాణంలో కొంత పెద్దగా ఉంటుంది. పండు లోపల నిమ్మ, నారింజ, బత్తాయిలాగానే తొనలు ఉంటాయి. సిట్రస్ జాతికి చెందిన ఈ పండు కలర్ ఫుల్‌గా కనిపించడమే కాకుండా మంచి ఆరోగ్య లక్షణాలను కూడా కలిగి ఉంది. పంపర పనస పండుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం



### రోగ నిరోధక శక్తి వృద్ధి

పంపర పనసలో విటమిన్–సి పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఈ పండు తినడంవల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తరచూ ఈ పండును తింటుంటే అనారోగ్యాలు దరిచేరవు.

### గుండెకు మేలు

పంపర పనసలో పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సాయపడుతుంది. రక్తపోటు అదుపులో ఉంటే గుండె సంబంధ సమస్యలు సహజగానే అదుపులో ఉంటాయి. ఇక ఈ పండులోని ఫైబర్ కంటెంట్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండెపోటు ప్రమాదాన్ని నియంత్రిస్తుంది.

### జీర్ణశక్తి మెరుగు

జీర్ణక్రియకు సాయపడే జీర్ణ ఎంజైమ్‌లు కూడా పంపర పనసలో పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఈ పండు తరచూ తీసుకుంటే జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఈ పండులోని ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. దాంతో జీర్ణవ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తుంది.

### బరువు అదుపులో

పంపర పనస రుచిలో తియ్యగా ఉన్నప్పటికీ దీనిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. కొవ్వు తక్కువ, ఫైబర్ ఎక్కువ ఉంటుంది. తీపి తినాలనే వారికి ఇది తృప్తిని ఇస్తుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. బరువు తగ్గాలని అనుకునేవారు పంపర పనస తీసుకుంటే మంచి ప్రయోజనాలు ఉంటాయి.

### చర్మం ఆరోగ్యం

ఈ పండులో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్ లాంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంవల్ల చర్మాన్ని ఆరోగ్యంగా, యవ్వనంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ముడతలు, గీతలు లాంటి వృద్ధాప్య సంకేతాలను తగ్గించడంలో సాయపడుతాయి. ఈ పండును రెగ్యులర్‌గా తీసుకుంటే కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఫలితంగా ప్రకాశవంతమైన చర్మం సొంతమవుతుంది.

# ఐదు విటమిన్లు తప్పనిసరి!



ఏ ఇంట్లో అయినా ఇల్లాలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం కూడా బాగుంటుంది. ఉద్యోగం చేసి సంపాదించే మహిళలు అయినా, ఇంటి పట్టున ఉంటూ కుటుంబ యోగక్షేమాలు చూసుకునే గృహిణులకు అయినా ఇదే సూత్రం వర్తిస్తుంది. అయితే, ఒక వయసు వచ్చేసరికి అందరిలోనూ అనారోగ్య సమస్యలు తలెత్తడం సహజం. హార్మోన్ల అసమతుల్యత, పోషకాహార లోపం, ఒత్తిడి తదితర సమస్యలు వారిని అనారోగ్యానికి చేరువ చేస్తుంటాయి. అయితే, శారీరకంగా బలంగా ఉన్నప్పుడే మానసికంగా దృఢంగా ఉండగలం. నడి వయసుకు వచ్చాక మహిళలు అనారోగ్యంతో సావాసం చేయొద్దంటే ఈ ఐదు విటమిన్లు రోజువారీగా అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు.

విటమిన్ డి3

దీని లోపం వల్ల ప్రీ మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్, పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్, ఇన్సులిన్ తగ్గడం, రుతుచక్రంలో మార్పులు, సమస్యలు వస్తాయి. ఉదయాన్నే సూర్యరశ్మి శరీరానికి తాకితే విటమిన్ డి3 పుష్కలంగా లభిస్తుంది. అంతేకాదు, సాల్మన్ చేపలు, గుడ్లు, పాలు, పాల ఉత్పత్తులకు రెగ్యులర్ డైట్‌లో చోటివ్వడం వల్ల కూడా విటమిన్ డి3 శరీరానికి అందుతుంది.

### విటమిన్ సి

విటమిన్ సి లోపంతో బాధపడేవారికి ప్రొజెస్టిరాన్ ఉత్పత్తి సరిగ్గా ఉండదు. సంతానోత్పత్తి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంది. నిమ్మకాయ, నారింజ, ఆరెంజ్ వంటి పుల్లటి పండ్ల నుంచి విటమిన్ సి లభిస్తుందని అందరికీ తెలిసిందే. వాటితోపాటు బ్రకోలి, టమాట, క్యాప్సికమ్ నుంచి కూడా శరీరానికి విటమిన్ సి అందుతుంది. జామకాయలు తరచూ తినడం మంచిది. ఇది చర్మ సంరక్షణకూ సహకరిస్తుంది.

### విటమిన్ బి12

ప్రస్తుతం ఎక్కువమంది విటమిన్ బి12 లోపాన్ని ఎదుర్కొంటున్నారు. ఇది లోపిస్తే.. ఎర్ర రక్త కణాల ఉత్పత్తి మందగిస్తుంది. థైరాయిడ్ సమస్యలు వస్తాయి. మాంసం, చేపలు, గుడ్లు ఎక్కువగా తీసుకుంటే విటమిన్ బి12 లోపం నుంచి బయటపడవచ్చు.

### విటమిన్ బి9

విటమిన్ బి9 లోపంతో గర్భధారణ, సంతానోత్పత్తిలో సమస్యలు ఎదురవుతాయి. ఆకుకూరలు, కూరగాయలు, తృణధాన్యాలు తీసుకుంటే విటమిన్ బి9 పుష్కలంగా అందుతుంది.

### విటమిన్ బి6

విటమిన్ బి6 లోపం ఉన్న మహిళల్లో ప్రీ మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్, ప్రీ మెన్‌స్ట్రువల్ డైస్ఫోరిక్ డిజార్డర్, అడ్రినల్ గ్రంథి సమస్యలు కనిపిస్తాయి. ఈ విటమిన్ లోపం కారణంగా నిద్రలేమి సమస్య వస్తుంది. మెదడు ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. అరటిపండ్లు, ఆలుగడ్డలు, చికెన్ తినడం వల్ల విటమిన్ బి6 లభిస్తుంది.


# ఇద్దరిలో ఒకరు ఎందుకలా

హలో జిందగీ. కవల పిల్లలు పుట్టినప్పుడు ఒకరు బలహీనంగా మరొకరు బలంగా, ఒకరు ఆరోగ్యంగా మరొకరు సమస్యలతో పుట్టడానికి కారణం ఏమిటి? కవల పిల్లలు కడుపులో ఉన్నప్పుడు వాళ్లు చక్కటి ఆరోగ్యంతో పుట్టాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? తెలుపగలరు.

ఓ పాఠకురాలు

కవల పిల్లల్లో ఒకరు బలంగా, ఇంకొకరు బలహీనంగా ఉండటానికి రకరకాల కారణాలు ఉంటాయి. ముఖ్యంగా వాళ్లు ఒకే అండం నుంచి ఏర్పడ్డారా లేదా రెండు అండాల నుంచి ఏర్పడ్డారా అన్నది ముఖ్యం. వంశపారంపర్యం ఉన్నవాళ్లకు రెండు వేర్వేరు అండాల నుంచి పిండాలు ఏర్పడతాయి. దానివల్ల ఇద్దరు పిల్లలూ కొంత ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంది. కానీ ఒకే అండం నుంచి ఏర్పడి ఒకే మాయ, ఉమ్మనీరు పంచుకుంటే మాత్రం ఎక్కువ శాతం ఒకరు బలహీనంగా ఉంటారు. ఐవీఎఫ్‌లాంటి విధానాల్లో పిండం ఏర్పడితే ఇలాంటి పరిస్థితే ఎదురవుతుంది. ముఖ్యంగా ఒకే మాయలో ఉన్నప్పుడు ఇద్దరికీ రక్త ప్రసరణ సమానంగా ఉండదు. ఒకరికి ఎక్కువ, మరొకరికి తక్కువ అందుతుంది. అలాగే ఒక బిడ్డ నుంచి మరో బిడ్డకు రక్తం వెళ్లే పరిస్థితులూ ఉంటాయి.

అలాంటప్పుడు మొదటి బిడ్డ గుండె బలహీనంగా ఉంటుంది. ఇవి మాత్రమే కాదు, బిడ్డ ఏర్పడటంలోనూ రకరకాల



ఇబ్బందులు తలెత్తుతాయి. తల్లికి కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి. ప్రీ మెచ్యూర్ డెలివరీ అయ్యే అవకాశాలూ ఎక్కువే. అలాగే డెలివరీ సమయంలో రక్తం ఎక్కువగా పోతుంది. ఇద్దరు బిడ్డలకు సరిపడా పెద్దగా సాగిన గర్భాశయం తిరిగి సాధారణ స్థితికి రావడానికి సమయం పడుతుంది. అందుకే, కడుపులో కవలలు ఉన్నప్పుడు డాక్టర్ చెప్పిన సూచనలను జాగ్రత్తగా పాటించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలకు అత్యవసరమైన ఎన్ఐసీయూ సదుపాయం ఉండే ఆసుపత్రులకు అందుబాటులో ఉండాలి. మొత్తంగా చెప్పాలంటే సాధారణ గర్భం కంటే మరింత జాగ్రత్తగా ఉండటం ద్వారా కొంతవరకూ కాంప్లికేషన్లను అధిగమించవచ్చు.

**డాక్టర్ పి. బాలాంబ సీనియర్ గైనకాలజిస్ట్**



# సత్తువ పిండి

మన పెద్దలకు సత్తుపిండి ప్రయోజనాలు బాగా తెలుసు. అందుకే వాళ్లు తరచుగా సత్తుపిండిని ఆహారంగా తీసుకునేవాళ్లు. ఇప్పటికీ తెలంగాణ సహా కొన్ని రాష్ట్రాల్లో గ్రామీణుల ఆహారంలో సత్తుపిండి ఓ భాగమే. పేదవాళ్ల ప్రొటీన్ల భాండాగారంగా భావించే సత్తుపిండి ప్రయోజనాలను ఇప్పటితరం అంతగా పట్టించుకోవడం లేదు. వీర శివాజీ మెచ్చిన ఈ సహజమైన ప్రొటీన్ పొడి అచ్చంగా భారతీయ ఆహారమే.



### సత్వర శక్తి

సత్తుపిండి శరీరానికి వెంటనే శక్తిని ప్రసాదిస్తుంది. 100 గ్రాముల సత్తుపిండిలో ప్రొటీన్లు 25 నుంచి 30 గ్రాముల వరకు ఉంటాయి. అలా శాకాహారులకు నాణ్యమైన ప్రొటీన్లను ప్రసాదిస్తుంది. అంతేకాదు ఇందులో ఫైబర్ కూడా ఎక్కువే. ఇది మన కడుపును శుద్ధిచేస్తుంది. గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకంతో బాధపడుతున్న వారికి సత్తుపిండి మంచి ఆహారపదార్థం.

### అందరి ఆహారం

సత్తుపిండిలో గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు తక్కువగా పెరుగుతాయి. అలా ఇది డయాబెటిస్ ఉన్నవాళ్లకూ మంచిదే. సోడియం తక్కువ ఉండటంతో అధిక రక్తపోటు ఉన్నవారు కూడా ఆరగించవచ్చు. క్యాల్షియం, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం, ఎ, సి విటమిన్లు కూడా శరీరానికి అందుతాయి. 25 గ్రాముల సత్తుపిండిలో 100 క్యాలరీలు ఉన్నప్పటికీ, దీని ప్రయోజనాలతో పోలిస్తే క్యాలరీల సమస్య పెద్దది కాదు. కండరాలకు శక్తినిస్తుంది కాబట్టి, పెరిగే పిల్లలకూ సత్తుపిండి గొప్పదే.

### ఆహారంలో

బీహార్, జార?ండ్ రాష్ట్రాల్లో సత్తుపిండితో లిట్టి అనే వంటకం చేస్తారు. కూరగాయలు జోడించి పరాఠాలు, ఉప్మా చేసుకోవచ్చు. సత్తుపిండికి ఉల్లిపాయలు కలిపి పకోడీలుగా వేసుకోవచ్చు. సత్తుతో లడ్డూలు, మామిడిపండు రసంతో స్మూతీ, సత్తు కబాబ్‌లు కూడా చేస్తారు. ఇక సత్తుపిండికి కొబ్బరి తురుము, డ్రై ఫ్రూట్స్, శనగపిండి, నెయ్యి, చక్కెర, యాలకుల పొడి లాంటివి చేర్చి చేసే సత్తు పంజిరి రుచిగా ఉంటుంది. నీళ్లు కలిపిన సత్తుపిండి ముద్దకు చక్కెర లేదంటే ఊరగాయ కలుపుకొని ఉపాహారంగానూ ఆరగించవచ్చు. మళ్లీ మధ్యాహ్నం వరకు కడుపులో ఎలుకలు ఉరుకులాడవు.

పానీయంగా

శనగలను ఇసుకలో వేయించి, ఆ తర్వాత వాటిని జల్లెడపడతారు. వీటిని పిండిగా మారుస్తారు. సత్తుపిండి అంటే ఇదే. సత్తుపిండిని బెల్లంతో కలుపుకొని గానీ, ఉప్పు, వేయించిన జీలకర్ర పొడితో కలుపుకొని గానీ తాగితే ఆరోగ్యానికి మంచిది. సత్తు షర్బత్ ఎండాకాలంలో శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. నిమ్మరసం, పుదీనా ఆకులు కూడా జోడించుకోవచ్చు. ఇది శక్తిదాయిని.

### మితం తప్పొద్దు

మంచిదని చెప్పి సత్తుపిండిని ఎక్కువగా తింటే కడుపులో గ్యాస్ సమస్య తలెత్తుతుంది. కాబట్టి, గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవాళ్లు మితంగా తినాలి. పిత్తాశయంలో రాళ్లు ఉన్నవాళ్లు సత్తుపిండి తినకూడదు. కిడ్నీల్లో రాళ్లు ఉంటే డాక్టర్ సలహా తీసుకోవాలి. ఇక శనగలంటే అలర్జీ ఉన్నవాళ్లు, సత్తుపిండి అరిగించుకోలేని వాళ్లు కూడా సత్తుకు దూరంగా ఉంటే మంచిది.

# వేళకు తింటేనే భళా!



ఆహారంలో పోషకాలు ఉండటం చాలా అవసరం. తేలికపాటి అల్పాహారం ఆరోగ్యాన్ని ఇస్తుంది. మధ్యాహ్న భోజనం పప్పు, కూరలతో నిండుగా ఉండాలి. ఓ మోస్తరుగా రాత్రి డిన్నర్ ప్లాన్ చేసుకోవాలి. ఇవన్నీ మాకు తెలుసులే అంటారా! మంచిదే!! కానీ, ఈ పోషకాలు ఏ సమయంలోగా తీసుకోవాలో తెలిసినప్పుడే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష అని గుర్తుంచుకోండి.

### టైమ్‌కు టిఫిన్

రోజులో అల్పాహారం చాలా ముఖ్యమైన భాగం. సుదీర్ఘ సమయం తర్వాత తీసుకునే ఆహారమిది. బ్రేక్‌ఫాస్ట్ సరిగ్గా ఉంటేనే శరీరం ఆ రోజు పనికి ఉత్సాహంగా సిద్ధమవుతుంది. ఉదయం నిద్ర లేచిన తర్వాత గంటలోపు అల్పాహారం తీసుకోవడం చాలా మంచిది. సమయం ప్రకారం.. ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య టిఫిన్ చేయాలి. అప్పుడే అది ఒంట బడుతుంది. ఎప్పుడైనా ఆలస్యమైతే ఓకే! ఎట్టి పరిస్థితిల్లోనూ ఉదయం పది గంటల లోపు బ్రేక్ ఫాస్ట్ ముగించాలని గుర్తుంచుకోండి. బ్రేక్‌ఫాస్ట్‌లో కాయగూరలు, పండ్లు ఉండేలా చూసుకోవాలి. ప్రొటీన్లు సమృద్ధిగా అందాలి.

### లంచ్ బెల్

అల్పాహారం తీసుకున్న నాలుగు గంటల తర్వాత భోజనానికి సరైన సమయం. ఇంకా చెప్పాలంటే మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటల మధ్య భోజనం చేయాలి. ఆ సమయంలో శరీరం మంచి ఆకలి మీద ఉంటుంది. అప్పుడు తినే ప్రతి ముద్దా%ఔ% శరీరానికి శక్తినిస్తుంది. భోజనంలో కూరగాయలు, లీన్ ప్రొటీన్స్, కాంప్లెక్స్ పిండిపదార్థాలు ఉండేలా చూసుకోవాలి.

### డిన్నర్ విన్నర్

రాత్రి నిద్రకు ఉపక్రమించడానికి రెండు గంటల ముందు డిన్నర్ చేసేలా చూసుకోవాలి. చీకటి పడినప్పుడు శరీర గడియారం చురుగ్గా మారుతుంది. మెలటోనిన్ స్థాయిలు పెరుగుతాయి. పాంక్రియాస్ కార్యాచరణ కూడా తగ్గుతుంది. పడుకోవడానికి పది నిమిషాల ముందు భోజనం చేస్తే%ఔ% రక్తంలో చక్కెర పెరుగుతుంది. జీవక్రియలు కూడా మందకొడిగా సాగుతాయి. ఇది అధిక బరువుకు కారణం అవుతుంది. అందుకే, రాత్రి ఏడు నుంచి ఎనిమిది గంటల మధ్య డిన్నర్ చేస్తే.. మీరే విన్నర్.

# గోధుమ పిండికి ఇవి కలిపితే టేస్టీ, హెల్దీ రోటీలు రెడీ..!



బరువు తగ్గాలనుకునే వారు రైస్ పక్కనపెట్టి రోటీలు తినడం సర్వసాధారణం. గోధుమ పిండితో చేసే రోటీలు, చపాతీలకు బదులు ఈ పిండిలో పోషకాలతో కూడిన పలు రకాల పొడులు, పిండి కలపడం ద్వారా మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. గోధుమ పిండితో చేసే రెగ్యులర్ రోటీలను కొద్దిపాటి మార్పులతో రుచిగా, హెల్దీగా తయారుచేసుకోవచ్చు

గోధుమ పిండిలో పోషకాల గనిగా పేరొందిన మునగాకు పొడిని మిక్స్ చేస్తే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కప్పు గోధుమ పిండిలో కేవలం ఒక స్పూన్ మునగాకు పొడి కలిపితే రోటీలు ఆకుపచ్చ వర్ణంలో పోషకాలతో నిండిఉంటాయి. మునగాకులో ఉండే విటమిన్ ఏ, పాలకూరలో కంటే మూడు రెట్లు అధికం. ఇందులో ఉండే అధిక ఫైబర్, యాంటీఆక్సిడెంట్ క్లోరోజెనిక్ యాసిడ్ కారణంగా బరువు నియంత్రిస్తుంది.

మునగాకు పొడితో పాటు యాంటీఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ పదార్థాలు పుష్కలంగా ఉండే పసుపును వాడటం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆటాలో ఒక కప్పు పిండికి స్పూన్ పసుపు కలిపితే రోటీలు బంగారు వర్ణంలో మెరుస్తూ అద్భుత రుచినీ అందిస్తాయి. ఆర్థరైటిస్, జీర్ణ సమస్యలు, కుంగుబాటు, అలర్జీలకూ పసుపు దివ్యౌషధంగా పనిచేస్తుంది. పప్పు, కర్రీస్‌కు కూడా పసుపు మంచి రుచిని అందిస్తుంది. ఇక రోటీలు టేస్ట్‌గా, ఆరోగ్య ప్రయోజనాలను అందించేలా ఉండాలంటే వీటిని మిక్స్ చేస్తే బెటర్..

మునగాకు పొడి ,పసుపుజి,మెంతి పొడి
వాముజి,అవిసె గింజలు

# పేగులు బాగుండాలంటే..

ఆయాసం, వాంతులు, మలబద్ధకం, గ్యాస్, అవాంఛితంగా బరువు పెరగడం, బరువు తగ్గడం, నిద్రలేమి, అలసట ఇవన్నీ పేగుల అనారోగ్యాన్ని సూచిస్తాయి. ఇక పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రొబయోటిక్ ఆహార పదార్థాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. వాటికోసం ఎక్కడో వెతకాల్సిన పన్లేదు. మన వంటల్లోనే ఉన్నాయి.

రసం: పప్పు, చింతపండు, మూలికలు, సుగంధ ద్రవ్యాలు రసం తయారీకి ముడిసరుకులు. వీటిలో ఎ, సి విటమిన్లు, మెగ్నీషియం, ఇనుము, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. రసంలో పీచు పదార్థాలూ ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థకు గొప్పగా ఉపయోగపడతాయి.

కఢీ: దీన్ని శనగపిండితో చేస్తారు. ఇందులో పుష్కలంగా ఉండే మెగ్నీషియం, ఫైబర్ పేగుల ఆరోగ్యానికి అత్యవసరం. కడుపునొప్పి, మలబద్ధకం, బరువు తగ్గడానికి వంటింటి చిట్కా కఢీ.

మెంతికూర: బరువు తగ్గడం, మలబద్ధకం లాంటి పేగులకు సంబంధించిన సమస్యలలో మెంతులు ఎంతో సహాయకారి. ఈ ఆహార పదార్థాలకు అదనంగా వ్యాయామం, యోగా, తగినన్ని నీళ్లు పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి.

# కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

● డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా పార్టీలకు ప్రచారం
● దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియోలో ఉచిత ప్రసారం

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
నాలుగు అసెంబ్లీ ఎన్నికల వేళ భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ, రాష్ట్ర స్థాయి రాజకీయ పార్టీలకు ఉచిత ప్రసార సమయం కోసం డిజిటల్ వోచర్లను కేటాయిస్తున్నట్టు ప్రకటించింది. దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియోలో మాత్రమే ఈ ఉచిత ప్రసార అవకాశం ఉంటుంది. త్వరలో అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమబెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఈ ఉచిత ప్రసార అవకాశం కల్పించింది. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని 39ఏ సెక్షన్ కింద రాజకీయ పార్టీలకు ఈ అవకాశం కల్పిస్తున్నట్టు ఈసీఐ ఒక ప్రకటనలో తెలిపింది. ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలకు ఐటీ ప్లాట్‌ఫాం ద్వారా ఈ డిజిటల్ టైమ్ వోచర్లు జారీ చేస్తున్నట్టు పేర్కొంది. ఈ బ్రాడ్‌కాస్ట్ విండో అభ్యర్థుల జాబితా విడుదలైన తేదీ నుంచి ప్రారంభమై పోలింగ్‌కు రెండ్రోజుల ముందు వరకూ కొనసాగుతుందని తెలిపింది. రాష్ట్ర/యూటీ స్థాయిలో పారదర్శకంగా డ్రా నిర్వహించడం ద్వారా బ్రాడ్‌కాస్ట్ స్లాట్‌లు నిర్ధారిస్తారు. ప్రతి పార్టీకి దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియోలో 45 నిమిషాల ఉచిత ప్రసార సమయం కేటాయిస్తారు. గత అసెంబ్లీ సమయంలో పార్టీల పనితీరు ఆధారంగా కూడా అదనపు ప్రసార సమయం కేటాయించే వీలుంటుంది. సాంకేతిక, రెగ్యులేటరీ ప్రమాణాలకు అనుగుణంగా రాజకీయ పార్టీలు ట్రాన్స్‌క్రిప్టులు, రికార్డింగ్‌లను ముందుగానే సమర్పించాల్సి ఉంటుంది. ఆయా రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను సమష్టిగా వ్యక్తం చేసేందుకు వీలుగా ప్రసార భారతి ప్యానల్ డిస్కషన్లు, డిబేట్లను కూడా నిర్వహిస్తుంది. చిత ప్రసార సమయం కేటాయింపు ద్వారా రాజకీయ పార్టీలు తమ విధానాలను, ప్రచారాన్ని ప్రజల్లోకి సులభంగా తీసుకువెళ్లవచ్చని ఈసీఐ భావిస్తోంది. ఇది
ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పెంచి, సమాన అవకాశాలు కల్పించే డిజిటల్ చొరవగా పేర్కొంటోంది. ఇటీవల ఐదు రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీ ప్రకటించింది. కేరళ, అస్సాం, పుదుచ్చేరిలో ఒకే దశలో ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుండగా, తమిళనాడులో ఏప్రిల్ 23న పోలింగ్ జరుగుతుంది. పశ్చిమబెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో పోలింగ్ ఉంటుంది. నాలుగు రాష్ట్రాలు, పుదుచ్చేరిలో మే 4న ఫలితాలు వెలువడతాయి.

# లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన వారికి జరిమానా

డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు

వరంగల్, నేటిధాత్రి.

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపి పట్టుబడ్డ ఐదుగురు వాహనదారులకు వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రాజ్ నిధి రూ. 7,500 జరిమానా విధించారు.
అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడ్డ 36 మంది వాహనదారులకు మొత్తం రూ.73,000 జరిమానా విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.
ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని పోలీసులు ప్రజలకు సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.
ఈ విషయాన్ని వరంగల్ ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ కె. సుజాత వెల్లడించారు.

# ఐకానిక్ టవర్‌గా అసెంబ్లీ నిర్మాణం


అమరావతి, నేటిధాత్రి:
ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులపై రాష్ట్ర మున్సిపల్, పరిపాలన శాఖ మంత్రి పొంగూరు నారాయణ కీలక అప్‌డేట్స్ ఇచ్చారు. అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్ టవర్లను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఐకానిక్ కట్టడాలుగా నిర్మిస్తున్నామని స్పష్టం చేశారు. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా నిర్మిస్తున్న ఐకానిక్ భవనాల విశిష్టతను, నిధుల సమీకరణను మంత్రి నారాయణ వివరించారు. అమరావతి అసెంబ్లీ భవనాన్ని 250 మీటర్ల ఎత్తులో నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ భవనంపైకి ప్రజలు వెళ్లి మొత్తం అమరావతి నగరాన్ని వీక్షించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రపంచంలోని ఉత్తమ అసెంబ్లీ భవనాల్లో ఒకటిగా ఇది నిలుస్తుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.
అసెంబ్లీ, హైకోర్టుతో పాటు మరో ఐదు


మంత్రి నారాయణ వెల్లడి

ఐకానిక్ టవర్లను అత్యద్భుతంగా నిర్మిస్తున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు. ఐకానిక్ భవనాలు కాబట్టి సాధారణ భవనాల కంటే వీటికి ఖర్చు కొంత ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లోని ఐకానిక్ భవనాల రేట్లతో పోల్చి వీటిని చూస్తున్నామని, ఎస్ఆర్ రేట్ల ప్రకారం నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాజధాని పనుల కోసం భారీ ఎత్తున నిధులను ప్రభుత్వం సమకూర్చుకుంటోందని మంత్రి నారాయణ అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 15 వేల కోట్లు, హడ్కో ద్వారా మరో రూ. 11 వేల కోట్లు సమకూర్చుకుంటున్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు.

# క్షయతో మూడు నిముషాలకో ఇద్దరు మృతి

డెస్క్, నేటిధాత్రి:
ఒకప్పుడు క్షయవ్యాధి సోకితే మరణం తప్పేది కాదు. కానీ ఆధునిక ప్రపంచంలో వైద్యశాస్త్రం అభివృద్ధి చెందడం, సకాలంలో వ్యాధిని గుర్తించి, మందులు ఇవ్వడం వల్ల, చికిత్స చేయడం వల్ల క్షయను అరికట్టడం సాధ్యమయ్యింది. అయినా నేటికీ మూడు నిముషాలకో ఇద్దరు క్షయవ్యాధితో మరణిస్తున్నారన్న గణాంకాలు చూస్తే భయమేస్తోంది. ఇది కేవలం నిర్లక్ష్యంతో పాటు, సకాలంలో వైద్యం చేయించుకోక పోవడం వంటి కారణాలని వైద్యులు చెబుతున్నారు. ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 24న పాటిస్తారు. టీబీ వ్యాధిపై అవగాహన పెంచడం, దాని నిర్మూలనకు కృషి చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యం. 1882లో డా. రాబర్ట్ కోచ్ టీబీ బాసిల్లస్ క్షయ వ్యాధి కారకంను కనుగొన్న రోజుగా దీనిని జరుపుకుంటారు. 1882, మార్చి 24న డా. రాబర్ట్ కోచ్ అనే శాస్త్రవేత్త క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను (మైకోబ్యాక్టీరియమ్ టూబరిక్లోసిస్) మొదటిసారిగా కనుగొన్నాడు. 1982లో అంతర్జాతీయ క్షయ, ఊపిరితిత్తుల వ్యాధుల వ్యతిరేక యూనియన్, రాబర్ట్ కోచ్ క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను కనుగొని 100 సంవత్సరాలైన సందర్భంగా మార్చి 24న ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం జరుపుకోవాలని ప్రతిపాదించింది. భయంకరమైన అంటువ్యాధైన టీబీ దేశంలో ప్రతి సెకనుకు ఒక్కరికి సోకుతున్నదని, ప్రతిరోజు దేశవ్యాప్తంగా 1000మంది క్షయ వ్యాధితో మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. భారత ప్రభుత్వం 1962ను క్షయవ్యాధి నివారణకు ప్రత్యేకమైన చర్యలను తీసుకోవడం ప్రారంభించింది. క్షయవ్యాధి అనేది మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల కలిగే అంటువ్యాధి. ఇది ప్రధానంగా ఊపిరితిత్తులపై దాడి చేస్తుంది. దగ్గు, తుమ్ముల ద్వారా గాలిలో వ్యాపిస్తుంది. 2 వారాల కంటే ఎక్కువ కాలం దగ్గు, జ్వరం, రాత్రి చెమటలు మరియు బరువు తగ్గడం వంటివి దీని ప్రధాన లక్షణాలు. 6-9 నెలల పాటు డాక్టర్ పర్యవేక్షణలో మందులు వాడితే ఇది పూర్తిగా నయమవుతుంది. ఈ వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులపై ప్రభావం చూపిస్తుంది. కానీ మెదడు, మూత్రపిండాలు మరియు వెన్నెముక వంటి శరీరంలోని ఇతర భాగాలపై కూడా ఇది ప్రభావం చూపిస్తుంది. క్రియాశీల పల్మనరీ ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తులే ఈ వ్యవధి వ్యాప్తికి మూలం. నిజానికి ప్రస్తుతం క్షయకు అత్యాధునిక చికిత్సలు, మందులు అందుబాటులో ఉన్నాయి. కానీ ప్రజలు క్షయ గురించి ఇంకా అవగాహన కలిగించకోవడం లేదని వైద్యులు ఆందోళన



వ్యక్తం చేస్తున్నారు. దీనిని గుర్తించి సకాలంలో వైద్యం చేయించుకుంటే అటు వ్యక్తికే గాకుండా, సమాజా ఆరోగ్యానికి కూడా దోహదపడ్డవారు అవుతారు. 2016లో 10 లక్షల మంది చిన్నారులకు టీబీ సోకగా 2.5 లక్షల మంది పసివాళ్లు ప్రాణాలు కోల్పోయారంటే నమ్మశక్యం కాని విషయం. ప్రపంచం లోనే వందలో 4వ వంతు జనాభాలో క్షయ బ్యాక్టీరియా ఉందంటే ఈ వ్యాధి ప్రభావం ఏ మేర వ్యాపించి ఉందో అర్థం చేసుకోవచ్చు. టిబి వ్యాధిగ్రస్తులు మిగతా దేశాలతో పోలిస్తే భారత్‌లోనే ఎక్కువని గణాంకాలు చెబుతున్నాయి. ఈ ఆధునిక కాలంలోనూ భారత్ లో విస్తరిస్తున్న అనేక వ్యాధుల్లో ఈ క్షయ వ్యాధి ఒకటి. ఈ వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులకు సంబంధించినదే అయిన చర్మం నుంచి మెదడు వరకు శరీరంలోని ఏ భాగానికైనా వచ్చే అవకాశం ఉంది. క్షయ వ్యాధి ముఖ్యంగా శ్వాసకోశాన్ని దెబ్బ తీస్తుంది. ఈ వ్యాధి బారినపడి ఇప్పటికీ ప్రతి సంవత్సరం అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ వ్యాధి సోకిన వ్యక్తి నుంచి గాలిలోకి విడుదలయ్యే సూక్ష్మ చుక్కల ద్వారా ఒక వ్యక్తి నుంచి మరొక వ్యక్తికి సులభంగా వ్యాపిస్తుంది. క్షయ వ్యాధి సోకిన వారిలో దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, రక్తంతో కూడిన దగ్గు, రాత్రిపూట చెమటలు పడుతుండడం మరియు కఫంలో రక్తం వంటి లక్షణాలు 2 వారాలకు మించి ఉంటాయి. ఎల్లప్పుడూ అలసిపోయినట్లు అనిపించడమే కాక, నొప్పి మరియు ప్రభావిత ప్రాంతాల్లో వాపు వస్తుంది. వ్యాధిగ్రస్తుల్లో శ్వాస ఆడకపోవడం, ఛాతి నొప్పి వంటి సమస్యలు కూడా సంభవిస్తాయి. ఇలాంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్యులను సంప్రదించి తుగ వైద్యసూచనలు పాటించాలి. లేకుండే ప్రాణాంతకంగా మారుతుందని హెచ్చరిస్తున్నారు. పోషకాహారలోపం మరియు సిలికోసిస్ ఉన్నవారి లోనూ ఈ వ్యాధి సోకుతుంది. ప్రజల నిర్లక్ష్యం కారణంగా ప్రపంచంలోని మొత్తం కొత్త టీబీ కేసుల్లో మూడింట రెండు వంతులు ఎనిమిది దేశాల్లో ఉన్నాయి, భారత్ అగ్రస్థానంలో ఉంది. క్షయ నివారణ మరియు నివారించదగినదని వైద్యులు అంటున్నారు. వ్యాధి ఉన్న వ్యక్తి యొక్క అంటువ్యాధి అతను లేదా ఆమె గాలిలోకి విడుదల చేసే ట్యూబర్‌కిల్ బాసిల్లి సంఖ్యకు నేరుగా సంబంధం కలిగి ఉంటుంది. అనేక ట్యూబర్‌కిల్ బాసిల్లిని బహిష్కరించే వ్యక్తులు తక్కువ లేదా బాసిల్లిని బహిష్కరించే రోగుల కంటే ఎక్కువ అంటువ్యాధి కలిగి ఉంటారు. సకాలంలో వ్యాధిని గుర్తించి చికిత్స తీసుకుంటే, సక్రమంగా మందులు వాడితే వ్యాధిని అదుపు చేయవచ్చని అంటున్నారు. జీవనశైలి మార్పులు కూడా ఈ కాలంలో వ్యాధిని నిర్మూలిం చడంలో సహాయపడతాయి. క్షయ అనేది చికిత్స చేయగల మరియు నయం చేయగల వ్యాధి.
సమయానికి మందులను తీసుకోవడం వల్ల రక్తంలో ఔషధం యొక్క ఖచ్చితమైన ఏకాగ్రత స్థాయిని కొనసాగించవచ్చు. వ్యాధికారక క్రిములను చంపడానికి ఇది చాలా అవసరం. చాలా మంది రోగులు చికిత్స కొనసాగుతుండగా మెరుగైన పరిస్థితి కనిపించడంతో, అటువంటి రోగులు కొన్నిసార్లు చికిత్స చేస్తున్న వైద్యుడిని సంప్రదించకుండా వారి స్వంత చికిత్సను ఆపడానికి ఆకర్షితులవుతారు. ఇది హానికరం మరియు మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ క్షయవ్యాధి అభివృద్ధికి దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. చికిత్స సమయంలో ధూమపానం మరియు మద్యపానం చేయవద్దు. మీరు మందులు తీసుకునేటప్పుడు ధూమపానం చేస్తే, అది మీ చికిత్సను ప్రభావితం చేయవచ్చని కూడా వైద్యులు హెచ్చరిస్తున్నారు. చికిత్సకు కొన్ని మందులు కాలేయానికి హాని చేస్తాయి. వీటిని తీసుకుంటూ మద్యం సేవించడం వల్ల కాలేయంపై అదనపు భారం పెరుగుతుందని అంటున్నారు. ఏదేమైనా చికిత్స చేయించుకోవడం, వ్యాధిని గుర్తించడం, వైద్యుల పర్యవేక్షణలో మందులు వాడడం వంటి వాటి వల్ల వ్యాధిని అరికట్ట వచ్చని అంటున్నారు. కేంద్రం కూడా క్షయ నివారణకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటోంది.

# విద్యుత్ ఉద్యోగులకు అండగా ప్రభుత్వం


● ఆరోగ్యశ్రీని రూ.5 నుంచి రూ.10 లక్షలకు పెంచాం
● తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి

హైదరాబాద్, నేటిధాత్రి:
విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటామని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మృతిచెందిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను అభినందించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని పేర్కొన్నారు. సీపెక్ సర్వే ప్రకారం రూ. 5 లక్షల బీమా ఆయా కుటుంబాలకు వర్తిస్తుందని స్పష్టం చేశారు. కుటుంబ పెద్ద మరణించినప్పుడు ఆ కుటుంబం వీధిన పడొద్దనే భావనతో కుటుంబ బీమా తీసుకొచ్చామని అన్నారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల్లో మనోధైర్యం నింపేందుకే అసెంబ్లీ సమావేశాల సమయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. విద్యుత్, సింగరేణి కార్మికులకు రూ. కోటి పైన ప్రమాద బీమా సౌకర్యం కల్పించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలకు భారీ



ఆర్థిక సాయాన్ని తెలంగాణ అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అందజేశారు. ఉద్యోగుల భద్రతకు, వారి కుటుంబాల భరోసాకు ప్రభుత్వం కట్టుబడి ఉందనే సంకేతాన్ని ఈ కార్యక్రమం ద్వారా చాటి చెప్పామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యుత్, సింగరేణి కార్మికుల కోసం ప్రవేశపెట్టిన ప్రత్యేక ప్రమాద బీమా పథకం కింద భారీ మొత్తాన్ని అందజేశారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తూ మరణించిన ఇద్దరు విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలకు చెక్కులు అందజేశారు. ఓర్సు సురేశ్ యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన ఉద్యోగి. ముక్తార్ బేగ్ మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఉద్యోగి. వీరి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ. కోటి చొప్పున బీమా చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందజేశారు.

# ఆందోళనకరంగా పశ్చిమాసియా పరిస్థితి

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
పశ్చిమాసియాలో పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. సోమవారం ఆయన లోక్‌సభలో మధ్యప్రాచ్యంలో యుద్ధం గురించి ప్రసంగించారు. మూడు వారాలుగా యుద్ధం కొనసాగుతోందన్న ప్రధాని మోదీ.. భారత్ ఇంధన అవసరాలను పశ్చిమాసియా తీరుస్తోందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ యుద్ధం భారత్‌కు ఎన్నో సవాళ్లు తీసుకొచ్చిందని మోదీ అన్నారు. ప్రజలపై యుద్ధం తీవ్ర ప్రభావం చూపిస్తోందని కూడా ప్రధాని మోదీ వెల్లడించారు. పశ్చిమాసియాలో కోటి మందికిపైగా భారతీయులు
ఉన్నారని, గల్ఫ్‌లో ఉన్న భారతీయుల రక్షణకు చర్యలు చేపట్టామని ప్రధాని మోదీ లోక్ సభలో చెప్పారు. 24 గంటలూ కంట్రోల్ రూమ్స్, హెల్ప్‌లైన్స్ ఏర్పాటు చేశామని, 3.75 లక్షల మంది భారతీయులు క్షేమంగా వెనక్కి వచ్చారని మోదీ తెలిపారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ కొరత లేకుండా చర్యలు చేపట్టామన్నారు. పశ్చిమాసియా పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. ఆయిల్, గ్యాస్, ఎరువుల సరఫరాకు హోర్ముజ్ జలసంధి కీలకమని మోదీ చెప్పారు. ఇంధన భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, దేశంలో 60 శాతం ఒఖఉ ఉత్పత్తి చేస్తున్నామని, 41 దేశాల నుంచి ఇంధనం కొనుగోలు చేస్తున్నామని మోదీ స్పష్టం చేశారు. దేశంలో 53 లక్షల మెట్రిక్ టన్నుల పెట్రోల్ రిజర్వ్ ఉన్నాయని, హోర్ముజ్ నుంచి మరిన్ని నౌకలు భారత్‌కు వస్తున్నాయని మోదీ వెల్లడించారు. రైల్వేల విద్యుదీకరణతో 180 కోట్ల లీటర్ల డీజిల్ ఆదా అయిందని కూడా మోదీ లోక్ సభలో చెప్పారు. ప్రపంచానికి ఆర్థికమాంద్యం ముప్పు పొంచి ఉందన్న ప్రధాని, భారత్‌పై మాంద్యం ప్రభావం పడకుండా చూస్తున్నామని, ఎలాంటి సంక్షోభాన్నైనా ఎదుర్కొనేందుకు సిద్ధమని మోదీ అన్నారు. ఖరీఫ్‌లో రైతులకు డీజిల్ కొరత లేకుండా చూస్తున్నామని, పవర్ ప్లాంట్స్‌కు కావాల్సినంత బొగ్గు నిల్వలు ఉన్నాయని మోదీ పేర్కొన్నారు. గల్ఫ్ సంక్షోభంపై పార్లమెంట్ మొత్తం ఒకే గళం వినిపించాలని మోదీ ఈ సందర్భంగా కోరారు. పశ్చిమాసియా సంక్షోభం.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై, ప్రజలపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. భారత్‌కు కూడా సవాళ్లు ఎదురవుతున్నాయి. మనకు ఎక్కువగా గల్ఫ్ నుంచే ముడిచమురు, గ్యాస్ వస్తోంది. యుద్ధం వల్ల ఇతర దేశాలతో జరిగే వాణిజ్యం దెబ్బతింటోంది. పశ్చిమాసియా ప్రాంతంలో దాదాపు కోటి మంది భారతీయులు నివసిస్తున్నారు. వాణిజ్య నౌకల్లోనూ అనేకమంది భారతీయ సిబ్బంది పనిచేస్తున్నారు. వారికి అవసరమైన సాయం అందిస్తున్నాం. భారత దౌత్య కార్యాలయాలు సాధ్యమైనంత తోడ్పాటు అందిస్తున్నాయి. ఈ ప్రాంతంలోని దేశాధినేతలతో ఇప్పటికే రెండుసార్లు మాట్లాడాను అని అన్నారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో భారతీయుల భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నాం. యుద్ధం మొదలైనప్పటి నుంచి 3.75 లక్షల మంది భారతీయులు అక్కడి నుంచి
స్వదేశానికి చేరుకున్నారు. అదేవిధంగా దాదాపు వెయ్యిమంది విద్యార్థులు తిరిగి వచ్చారు. యుద్ధ ప్రభావిత దేశాల్లో సీబీఎస్ఈ ఇప్పటికే 10, 12వ తరగతి బోర్డు పరీక్షలను రద్దు చేసింది. పశ్చిమాసియా పరిణామాల విషయంలో కేంద్రం ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది. అన్ని విధాలా సహాయం అందించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. అలాగే దేశీయంగా ఎల్‌పీజీ ఉత్పత్తిని పెంచుతున్నాం. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ సరఫరా సజావుగా జరిగేలా నిరంతర ప్రయత్నాలు చేస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరాదారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం. గతంలో 27 దేశాల నుంచి ఇంధనాన్ని దిగుమతి చేసుకునేవాళ్లం. ఇప్పుడు ఆ సంఖ్య 41కి పెరిగింది. మనవద్ద ప్రస్తుతం 53 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు ఉన్నాయి. వీటిని 65 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా పెంచే దిశగా కృషి చేస్తున్నాం అని వివరించారు. ఇంధనంలో ఇథనాల్ కలపడాన్ని పెంచడం ద్వారా ఏటా ముడి చమురు దిగుమతులను 4.5 కోట్ల బ్యారెళ్ల మేర తగ్గించగలిగాం. ప్రభుత్వ, పారిశ్రామిక రంగాల సంయుక్త కృషితో.. ఈ సంక్షోభం వల్ల తలెత్తే సవాళ్లను దీటుగా ఎదుర్కోగలమనే నమ్మకం ఉంది. యూరియా, ఇతర ఎరువుల విషయంలో రైతులకు సాధ్యమైనంతమేర సాయం అందిస్తూనే ఉంటాం. చర్చలు, దౌత్యం ద్వారా పశ్చిమాసియా సంక్షోభానికి శాంతియుత పరిష్కారం సాధించేలా అన్ని పక్షాలను ప్రోత్సహిస్తున్నాం అని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు.

# హైదరాబాద్ అభివృద్ధికి అందరూ సహకరించాలి

హైదరాబాద్, నేటిధాత్రి:
ఎలివేటెడ్ కారిడార్లతో హైదరాబాద్ అద్భుత నగరంగా మారుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి ట్రాఫిక్ రద్దీ తగ్గేలా చూస్తున్నామని చెప్పారు. శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ తీసుకొస్తున్నామని వ్యాఖ్యానించారు. కాలుష్యకారక పరిశ్రమలను ఓ ఆర్ ఆర్ బయటకు తరలిస్తామని తెలిపారు. నగరంలో ఉన్న పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తే.. ఆ భూములను మల్టీజోన్స్‌గా వినియోగించుకోవచ్చని వివరించారు. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ఎందుకు సహకరించ లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సూచన మేరకే మెట్రోను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. రూ.15 వేల కోట్లతో మెట్రోను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఏ రాష్ట్రంలోనైనా ఎయిర్‌పోర్టులకు మెట్రో కనెక్టివిటీ ఉంటుందని.. కానీ తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదని తెలిపారు. జూన్, జులైలోపు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పంజాగుట్ట, హైటెక్‌సిటీ, జూబ్లీహిల్స్‌లో ఎలివేటెడ్ కారిడార్లు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరిస్తామని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా బేగంపేట ఎయిర్‌పోర్టు మధ్య నుంచి అండర్‌పాస్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. సిగ్నల్స్ దగ్గర వాహనాలు ఆగకుండా వెళ్లాలనేదే తమ ఆలోచన అని చెప్పుకొచ్చారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలే కొన్ని ప్రమాదాలకు కారణమని అన్నారు. చిరు వ్యాపారులకు ఇబ్బంది ఉన్నా ఆక్రమణలు తొలగిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీ మాదిరిగా కాలుష్య నగరం కాకూడదనే హిల్ట్ పాలసీ తీసుకువచ్చామని వివరించారు. ప్రతిపక్షాల నేతలు హిల్ట్‌పాలసీపై ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. అభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దని కోరారు. నగరం నుంచి బయటకు వెళ్లేందుకే ఎలివేటెడ్ కారిడార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మూసీ ప్రాజెక్టుతోపాటు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎలివేటెడ్ కారిడార్లకు ఎక్కువ భూమి కూడా అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు. గతంలో మాదిరిగా నచ్చితే నజరానా.. లేకపోతే జరిమానా విధించే విధానం ఉండదని చెప్పుకొచ్చారు. గుడ్ గవర్నెన్స్ కాదని.. మాది స్మార్ట్ గవర్నెన్స్ అని వ్యాఖ్యానించారు. అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని.. ప్రతిపక్షాలు, ప్రజలు సహకరించాలని సూచించారు. ప్రతిపక్షాల నేతలు అభివృద్ధిని అడ్డుకోవాలని చూడొద్దని.. ఏవైనా సూచనలు ఉంటే ఇవ్వండి.. స్వీకరిస్తామని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన అత్యంత అవసరమని తెలిపారు. మూసీ కాలుష్యంతో నల్గొండ జిల్లా ప్రజలు నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటలు కూడా తినే పరిస్థితి లేదని అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను తమ ప్రభుత్వం తీసుకురాలేదని..కేసీఆర్ హయాంలో తీసుకొచ్చిన విధానాన్నే తాము కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గుజరాత్‌లో సబర్మతి ప్రక్షాళనకు కాంగ్రెస్ సహకరించిందని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో మూసీ ప్రక్షాళనకు రాజకీయ రంగు ఎందుకు? అని ప్రశ్నించారు. ఎవరినీ నిరాశ్రయులను చేయం.. పునరావాసం కల్పిస్తామని భరోసా కల్పించారు. ప్రతిపక్షాల నేతలు అడ్డుకోవడం తప్పించి.. ఏ సలహా ఇచ్చినా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరికీ నష్టం కలిగించం.. బాధితులందరినీ ఆదుకుంటామని మాటిచ్చారు. మూసీ పరివాహకంలో ఉన్న అందరికీ మెరుగైన వసతులు కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.
హైదరాబాద్‌లో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులకు ఇబ్బందులు తప్పట్లేదని తెలిపారు. హైదరాబాద్‌ను విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశంలో ఐదు మెట్రో నగరాలైన హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు అత్యంత కీలకమైనవని చెప్పుకొచ్చారు. పెట్టుబడులను నగరాల నిర్మాణం, నిర్వహణ నిర్దేశిస్తాయని అన్నారు. నగరాలపైనే రాష్ట్రాల ప్రగతి ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఢిల్లీలో కాలుష్యం వల్లే స్కూల్స్, ఆఫీసులకు సెలవులు ఇస్తున్నారని ప్రస్తావించారు. ముంబైలో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని చెప్పుకొచ్చారు. చెన్నై, బెంగళూరులోనూ ట్రాఫిక్ కష్టాలు తప్పట్లేదని అన్నారు. మానవ తప్పిదాల వల్లే అనేక కష్టాలు వస్తున్నాయని ప్రస్తావించారు. హైదరాబాద్ అంటే లేక్స్ అండ్ రాక్స్ సిటీ అని చెప్పుకొచ్చారు. ఓల్డ్ సిటీగా పిలుస్తున్న ప్రాంతం ఒకప్పుడు ఒరిజినల్ సిటీ అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆదాయ మార్గాలు మెరుగుపడటంతో ప్రతి కుటుంబంలో కార్లు పెరిగాయి. ట్రాఫిక్ రద్దీ వల్లే మెట్రో, ఎంఎంటీఎస్ విస్తరించుకున్నాం. హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ బాగా పెరిగింది. కాలుష్యం వెదజల్లే పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తాం. రోడ్లను అండర్‌పాస్‌లు, సర్ఫేస్, ఎలివేటెడ్ కారిడార్లుగా విభజించాం. ఎక్కడా ట్రాఫిక్ ఆగకూడదనేదే మా లక్ష్యం. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ముందుకు రాలేదు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల నేపథ్యంలో రూ.15వేల కోట్లు కేటాయించి మెట్రోను స్వాధీనం చేసుకున్నాం. ఈ ప్రాజెక్టును మరో 76 కి.మీ విస్తరిస్తాం. విస్తరణకు కేంద్రం కూడా సానుకూలంగా స్పందించింది. నగర శివార్ల నుంచి వచ్చే ఉద్యోగుల సంఖ్య బాగా పెరిగింది. శామీర్‌పేట, మేడ్చల్ వైపు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తాం. దీనికోసం కేంద్ర సంస్థలతో మాట్లాడి భూమి తీసుకుంటున్నాం. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో రోడ్ల విస్తరణకు ఇబ్బందులు ఉన్నాయి. సిగ్నల్ వద్ద వాహనాలు ఆగకుండా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నాం. రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగిస్తున్నాం. చిరువ్యాపారులకు ఇతర చోట్ల స్థలాలు కేటాయిస్తాం. కొన్నిచోట్ల మల్టీ లెవల్ కారు పార్కింగ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. ముందు జాగ్రత్త తీసుకోకుంటే దిల్లీ వలే కాలుష్యం పెరిగిపోతుంది. ఓఆర్ఆర్ లోపల పలుచోట్ల రేడియల్ రోడ్లు వేస్తున్నాం. దూరం తగ్గించేందుకు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తున్నాం. సిటీ మధ్య నుంచి అన్ని ప్రాంతాలకూ ఇవి వస్తాయి. దీంతో హైదరాబాద్ అద్భుత నగరంగా మారుతుంది. డ్రైనేజీ వ్యవస్థను మారిస్తే మూసీ సుందరీకరణ త్వరగా పూర్తవుతుంది. 30వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నాం. క్యూర్‌లో సర్వీస్ సెక్టార్, ప్యూర్‌లో ఇండస్ట్రియల్ సెక్టార్, రేర్‌లో అగ్రికల్చరల్ సెక్టార్ రానుంది. గుజరాత్ అభివృద్ధిలో భాజపాకు కాంగ్రెస్ పూర్తి సహకారం అందించింది. అన్ని పార్టీల నేతలూ ఒక్కటై నగర అభివృద్ధికి కలిసి రావాలని కోరారు.

# విద్యార్థులకు ఉపాధ్యాయుల చేయూత

● విద్యార్థులకు అండగా నిలవడం మా బాధ్యత
● ప్రధానోపాధ్యాయులు చిలువేరు సురేందర్

పరకాల,నేటిధాత్రి
పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 8వతరగతి చదువుతున్న యాట రాజేందర్,7వ తరగతి చదువుతున్న రమ్యశ్రీ అనే విద్యార్థుల తల్లి శ్రీమతి యాట నాగమణి(భర్త శంకర్) ఇటీవల అకాల మరణం చెందడం జరిగింది.తల్లిని కోల్పోయి పుట్టెడు శోకంలో ఉన్న ఆ చిన్నారుల కుటుంబాన్ని చూసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలువేరు సురేందర్ మరియు ఉపాధ్యాయ బృందం మరియు బోధనేతర సిబ్బంది తీవ్రంగా చలించిపోయారు. ఈ కష్టకాలంలో ఆ కుటుంబానికి అండగా నిలవాలనే సంకల్పంతో,పాఠశాల సిబ్బంది అందరూ కలిసి మానవతా దృక్పథంతో 25 కేజీల బియ్యం మరియు నెలకు సరిపడా నిత్యావసర సరుకులను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చిలువేరు సురేందర్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న విద్యార్థులకు అండగా నిలవడం తమ బాధ్యతని,భవిష్యత్తులో కూడా వారికి ఏ అవసరం వచ్చినా పాఠశాల తరపున తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, ఈ


సేవా కార్యక్రమంలో భాగస్వాములైన ఉపాధ్యాయులను మరియు బోధనేతర సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999